

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా


Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 239 | ఎడిటర్ : బరిగెల శివ | శనివారం 26, జూలై 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్



# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 239 | ఎడిటర్ : బరిగెల శివ | శనివారం 26, జూలై 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్




# అకాల వర్షాలు అందని సాయం









సహాయక చర్యల్లో భాగంగా ఎక్కడ కానరాని మంత్రుల సేవలు

అప్రమత్తంకండి అంటూ ప్రజలకు సూచిస్తున్నారే తప్ప సకాలంలో సహాయ పడలేకపోతున్నారు

వర్షాలు బారిన పడిన ప్రజలను

ఆదుకునేది ఎవరు

భాగ్యనగరం నీటి దిగ్బంధంతో నిండిపోయింది

పట్టణ ప్రాంతాలను కుదిమేస్తున్న వర్ష ప్రభావం

సహాయక చర్యలు అందక బిక్కుబిక్కుమంటున్న ప్రజలు

వర్షపాత నష్ట ప్రభావాన్ని అంచనా వేయలేని ప్రభుత్వం

సహాయక చర్యల్లో బయట ఎక్కడ కానరాని ప్రభుత్వ అధికారులు


చెరువుల కబ్జాలు రాష్ట్రాన్ని నిండ ముంచుతున్నాయి

ఎవరికి వారే యమునా తీరే ప్రజల బాగోగులు పట్టించుకునేది ఎప్పుడు : డాక్టర్ బరిగెల శివ

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)


తెలంగాణ రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా ప్రజలకు ఆర్థిక సహాయం అందక ఇబ్బందులు పడుతున్నారని డాక్టర్ బరిగెల శివ మనోవేదన వ్యక్తపరిచారు.ప్రజలను ఆదుకోవడానికి ముమ్మర ప్రయత్నాలు చేయాల్సిన మంత్రులు హైదరాబాదులో మఖాం వేశారని వాపోయారు.వర్షపాత ప్రభావమంత సామాన్య ప్రజలపైన్నే ఎక్కువ భారాన్ని వేస్తుందని అంచనా వేశారు.మంత్రులు అధికారులు ప్రజలను అప్రమత్తంగా ఉండండి అంటూ ఉచిత సలహాలు ఇస్తున్నారేతప్ప వర్షాపాత ప్రభావ తీవ్రనాష్టాన్ని పసిగడుతూ ఆకలికి అలుమటిస్తున్న ప్రజలకు ఆర్థిక సహాయం అందించలేకపోతున్నారన్నారు.ఇలాంటి క్లిష్ట సమయాల్లో అవసరమైతే మంత్రులు శాసనసభ్యులు వ్యక్తిగత సొంత నిధులను కేటాయించైన ప్రజలను ఆదుకోవాల్సిన బాధ్యత ఉంటుందని గుర్తించాలన్నారు.రోడ్లన్నీ జలమయంతో నిండుకొని వరదల పారుతుంటే సామాన్య ప్రజలు బయటకు రాలేక నిత్యవసరాల కోసం అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు.కొన్ని ప్రాంతాల్లో వర్షపు నీరు కాలనీలను దిబ్బంధం చేస్తుండగా ఇటు నాయకులు అటు అధికారులు అంటి ముట్టనట్టుగా ఉంటున్నారే తప్ప సహాయక చర్యలు చేపట్టలేకపోతున్నారన్నారు.కలిసికట్టుగా పనిచేసి కష్టకాలంలో

- మిగతా 2లో..



## మాల్దీవులకు భారత్ అండ

రూ.4850 కోట్ల ఆర్థిక సాయం కొనసాగిస్తాం ప్రధాని మోడీ వెల్లడి




7

## అపరిచితుడిలా వ్యవహరిస్తున్న రేవంత్

ఒక్కోసారి రెమో..మరోసారి రామ్‌లా కనిపిస్తాడు

కేసీఆర్ ఇచ్చిన ఉద్యోగాలకు కాగితాలు ఇచ్చి గొప్పలు

స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కుబుద్ధి చెప్పాల్సిందే

లింగంపేట ఆత్మగర్జన సభలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

2






## జన్మదినం..జన్మధన్యం...

పుట్టినరోజు ప్రపంచం పరిచయమైన దినం

ప్రతి పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమాలు చేయాలి

ఆర్భాటంగా కాకుండా ఆదర్శవంతంగా జన్మదినం జరుపుకోవాలి

ఎర్రోళ్ల ప్రవీణ్ జన్మదినం మాకెంతో ప్రత్యేకం

డాక్టర్ బరిగెల శివ

2

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# అకాల వర్షం.. అందని సాయం

మొదటి పేజీ తరువాయి

ప్రజలను ఆదుకోవాల్సిన మంత్రులు నాయకులు సొంత ఇండ్లకే పరిమితమై వర్షపు భారాన్ని చూస్తూ కూర్చుంటున్నారన్నారు.నాయకులు మంత్రులు ప్రధాన నగరాల్లో ప్రజల వద్దకు వెళ్లి సేవలు చేయాల్సిన అవసరం లేదా అంటూ నిలదీశారు.స్వతహాగా ప్రజలను ఆదుకోవాలని స్వబుద్ధి నాయకులు కలిగి ఉండాలి గాని సాదాసీదా నాయకుల్లాగా ప్రవర్తిస్తుండడం ప్రజలు తట్టుకోలేకపోతున్నారు.వర్షాలు పడుతున్న ప్రతిసారి ప్రజలు గుర్తుకు చేసుకునేది చెరువుల కబ్జాలేనంటూ మరొకసారి భూకబ్జాలను తెరపైకి తీసుకొచ్చారు.ప్రభుత్వ కార్యాలయాలు కరెక్ట్ గా పని చేస్తే రాష్ట్రంలోని చెరువులన్నీ ఎందుకు కబ్జాల పాలయ్యేవన్నారు.పూరి గుడిసెల్లో నివసిస్తున్న ప్రజలు వర్షపు నీరు ఇండ్లలోనికి వస్తుండడంతో దిక్కుతోచని పరిస్థితుల్లో జీవిస్తున్నారన్నారు.ప్రభుత్వ అధికారులు తక్షణ సహాయక చర్యల్లో భాగంగా వర్షపాతం నష్టాన్ని, ప్రజలు పడుతున్న ఇబ్బందులను కాలనీలలో నిలిచిపోతున్న వర్షపు నీటి ప్రభావాన్ని గంటలపాటులో అంచనా వేసి నివేదికల రూపంలో ప్రభుత్వానికి చేరవేసి తక్షణ సహాయక చర్యలు చేపట్టాల్సింది పోయి అలసత్వాన్ని ప్రదర్శిస్తున్నారన్నారు. అన్ని ప్రభుత్వమే చూసుకున్నాక అధికారుల బాధ్యత ఏమిటంటూ సూటిగా ప్రశ్నించారు.అధికారులను ఆయాత్త పరచడంలో నాయకులు హుషారుగా లేక ప్రజా సహాయక చర్యలకు అంతరాయాలు కలుగుతున్నాయన్నారు. మూడు రోజులుగా ఏకతాటి మీద కురుస్తున్న కుండపోత వర్షాలకు సామాన్య ప్రజల పరిస్థితి ఏంటని ఆందోళన పడ్డారు.ఇలాంటి సమయంలోనే ప్రజలను ఆదుకోవడానికి నాయకులు అధికారులు రెట్టించిన ఉత్సాహంతో విశ్వాసంతో పనిచేసి వాళ్ల వాళ్ల బాధ్యతలను నెరవేర్చుకోవాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు.ఆర్థిక సహాయం అందించకపోయిన కనీస అవసరాలను తీర్చాల్సిన బాధ్యత అధికార పాలకవర్గాలకు ఉందని గుర్తు చేశారు.పరిశుభ్రంగా ఉన్న ప్రాంతాలన్నీ ఒక్కసారిగా జలమయం అవ్వడంతో ప్రజలు అనుకోలేని విధంగా పెద్ద ఎత్తున ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు.ప్రతి మంత్రి వాళ్ల వాళ్ల శాఖలకే పరిమితం కాకుండా సమిష్టిగా ప్రజల మధ్యలో ఉండాల్సిన అవసరం ఉందన్నారు.రాజకీయ నాయకులు ప్రజలకు కల్పించే ధైర్యం, అధికారులు ప్రజలకు చేసే సహాయం వర్షపాతం భారం నుండి రక్షించబడతామనే కనీస వేసులుబాటు ప్రజలకు కల్పించబడతాయన్నారు. గతంలో వ్యాపారవేత్తలు,హోటల్స్ యజమానులు,విద్యా సంస్థల అధికారులు,వైద్యాధికారులు,పోలీస్ అధికారులు ఆర్థికంగా స్థిరపడ్డ ప్రతి ఒక్కరూ కొన్నేసి ప్రాంతాలను రక్షిస్తూ ప్రజలకు కావాల్సిన నిత్యవసరాల పంపిణీని చేసేవారన్నారు.హైదరాబాద్ కేంద్రంగా ప్రజాప్రతినిధులు సేవలు కొనసాగిస్తే,సహాయక సేవల కోసం రాష్ట్రమంతా సీఎం ఒక్కడే తిరగాలంటారా? అంటూ ప్రజాభిప్రాయాన్ని గుర్తుకు చేశారు. భారీ వర్షాలతో బాధలు పడుతున్న ప్రజలను నయవంచనకు గురి చేయొద్దన్నారు. రైతుల ముఖాల్లో ఆనందం వెల్లు వీరుస్తున్నప్పటికి ఆర్థిక సహాయం అందక ఇబ్బందులు పడుతున్న వైనం కండ్లకద్దినట్టు కనిపిస్తుందన్నారు. గ్రామాల్లో మురికి బొందల్లా మారిపోయిన రోడ్లను, ఎవరూ పట్టించుకోలేక పోతున్నారన్నారు. పట్టణాల్లోను దిగ్బంధించబడిన వర్షపు నీరును పారదోలే ప్రయత్నాలు తక్షణమే చేయాలన్నారు. ఎడతెరగని వర్షంతో విష జ్వరాల బారిలో పడుతున్న ప్రజలను వైద్యశాఖ ప్రభుత్వ వైద్యులు ప్రైవేట్ వైద్యులు ఉన్నత స్థాయిలో ఆదుకోవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ ఆర్థిక సహాయం కోసం ఆత్రుతంగా ఎదురుచూస్తున్న పట్టణ గ్రామీణ ప్రజలను దాతల రూపంలో ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాల్సిన అవసరం ఉన్నదని గుర్తుకు చేశారు. నాళాలు కబ్జాలకు గురి కావడంతో వర్షపునీరు కాలనీలకు రోడ్లమీదకి వచ్చి అష్టదిబ్బందానికి గురిచేస్తూ వరదల రూపంలో వర్షపు నీరు పారుతునేవున్నాయన్నారు. చెరువుల కబ్జాలను పట్టించుకోకపోవడంతో పట్టణ ప్రాంతాలు కుండపోత వర్షం నీరుతో కిక్కిరిసిపోతున్నాయన్నారు.గుడిసే వాసుల పరిస్థితి ఐతే గందరగోళంగా మారిపోయాయన్నారు. రాష్ట్రంలో పెరిగిపోతున్న ప్రైవేట్ విల్లాల కట్టడాలు,ఫామ్ హౌస్ కట్టడాల కోసం కబ్జాలు చేయబడుతున్న నాళలు చెరువులు ప్రభుత్వ భూములలో నాయకులు, జర్నలిస్టులు రెవెన్యూ పోలీస్ అధికారులతో పాటు అన్ని శాఖల అధికారులు కలిసికట్టుగా ఏకమై కబ్జాలను పంచుకుంటున్నారన్నారు. ప్రజా పాలనలో ప్రజల బాధలు పట్టించుకునే నాధుడే కరవవుతున్నారన్నారు. అత్యవసరాలను బట్టి తక్షణ సహాయం అడిగిన ప్రజలను నాయకులు అధికారులు నెలలు తరబడి తిప్పుకుంటున్నారన్నారు. ప్రభుత్వ అధికారుల పరిస్థితి ఐతే చెప్పడానికే వశపడదన్నారు ఎంతటి మూర?పు తనాన్ని ప్రదర్శిస్తున్నారో ఎవరికి అర్థం కావడంలేదన్నారు.వర్షాభావం వల్ల ఏర్పడుతున్న నష్టం అంచనా వేసి నష్టాన్ని ఎదుర్కొంటున్న ప్రజలందరికీ తక్షణ ఆర్థిక నష్ట పరిహారం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉన్నదని గుర్తుకు చేశారు.మంత్రులు నాయకులు నియోజకవర్గాల్లో ఎక్కువ సమయం గడుపుతూ ప్రజా సమస్యల దృష్ట్యా దృష్టిసారించి ప్రజాసేవను ప్రభుత్వ పాలనకు అనుగుణంగా కొనసాగించగలిగితే ఇలాంటి కష్ట కాలంలో ఎంతటి ప్రమాదాలనైనా ప్రజలు నాయాసంగా ఎదుర్కోగలరని ధైర్యాన్ని ఇవ్వగలరని తెలిపారు. ఏ ప్రభుత్వమైనా ఎంతటి అద్భుతాలు సృష్టిస్తున్నామన్నది గొప్ప కాదు గాని ఎంత మంది పేద ప్రజలకు చేయూతనిస్తూ ఆదుకుంటున్నామన్నది మాత్రమే పరిగణలోనికి వచ్చే గొప్పతనన్నారు.ఉన్నోడుపోయి ఉన్నోనికే సేవ చేయడం లేనోడు పోయి ఉన్నోనికే సేవ చేస్తుండగా కష్ట కాలంలో జీవిస్తున్న బడుగు జీవులను ఆదుకునేది ఎవరన్నారు.ప్రజల సమిష్టి అభివృద్ధిని కొనసాగించగలిగితే ప్రజా పాలనకు నాందిగా ప్రజాసేవకు నిలువుటద్దపు నిదర్శనంగా మారగలదన్న సంగతిని మరొక్కసారి గుర్తుకు చేశారు.

# అపరిచితుడిలా వ్యవహరిస్తున్న రేవంత్





**ఒక్కోసారి రెమో..మరోసారి రామ్‌లా కనిపిస్తాడు**
**కేసీఆర్ ఇచ్చిన ఉద్యోగాలకు కాగితాలు ఇచ్చి గొప్పలు**
**గురుకులాల్లో విద్యార్థులకు విషం పెడుతున్నారు**
**14 ఏళ్ల పోరాటం చేసి కెసిఆర్ తెలంగాణ సాధించారు**
**స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కుబుద్ధి చెప్పాల్సిందే**
**లింగంపేట ఆత్మగర్జన సభలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**కామారెడ్డి,జూలై25(జై భీమ్ న్యూస్):**

సీఎం రేవంత్‌లో అపరిచితుడు ఉన్నాడు.. ఒక్కోసారి రెమో, రామ్‌లా కనిపిస్తాడని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పుకొచ్చారు. ప్రజలకు నిజమైన ముఖాన్ని చూపకుండా నటిస్తున్నాడని మండిపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించాలంటూ ప్రజలకు పిలుపునిచ్చారు. మీ ఓటే తూటా.. కాంగ్రెస్ బట్టలు విప్పాలి అన్నారు. ఇక, రైతులకు ఇవ్వాల్సిన రైతు బంధు నిధులు ఇంకా అందలేదు.. కానీ, మూటలు డిల్లీకి వెళ్తున్నాయి.. రాహుల్ గాంధీ ఖాతాలో డబ్బులు పడుతున్నాయ్ అంటూ కేటీఆర్ ఆరోపించారు. కామారెడ్డి జిల్లా లింగంపేటలో బీఆర్ఎస్ పార్టీ ఘనంగా నిర్వహించిన ఆత్మగర్జన సభలో కేటీఆర్ తో పాటు మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సభలో కేటీఆర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. కేసీఆర్ ఇచ్చిన ఉద్యోగాలకు ఇప్పుడు కాగితాలు ఇచ్చి నేనే ఉద్యోగాలు ఇచ్చినట్లు- రేవంత్ రెడ్డి చెబుతున్నారని కేటీఆర్ అన్నారు. ఇది ప్రజలను మోసగించడమేనన్నారు. ప్రభుత్వాన్ని నడిపించే వాడు నిజంగా బాధ్యత గల నాయకుడు అయితే సంపద, ఆదాయం పుడుతుందన్నారు. అలాగే, గురుకులాల్లో విద్యార్థులకు విషం పెడుతున్నారు.. ఇప్పటి వరకు 100 మంది విద్యార్థులు చనిపోయారు అని రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై కేటీఆర్ తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్ 3 ప్రకారమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని కేటీఆర్ అన్నారు. బోధించు, సమీకరించు, పోరాడు, అన్న బాబాసాహెబ్ బాటలోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు- కోసం కేసీఆర్ ఉద్యమించారని పేర్కొన్నారు. లక్షలాది మందిని సమీకరించి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు- అవసరాన్ని వాళ్లకు బోధించి, ఎత్తిన జెండా దించకుండా 14 ఏళ్ల పాటు- కేసీఆర్ కొట్లాడితే తెలంగాణ వచ్చిందని కేటీఆర్ తెలిపారు. ఆ మహనీయున్ని గౌరవించుకోవడానికి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రపంచం లో ఎక్కడా లేనివిధంగా 125 అడుగుల విగ్రహాన్ని హైదరాబాద్ నడిబొడ్డున ప్రతిష్టించుకున్నామని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సమున్నతంగా గౌరవించుకున్నామని తెలిపారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పేరును సెక్రటేరియట్ కు పెట్టిన ఒకే ఒక ముఖ్యమంత్రి భారతదేశంలో కేసీఆర్ ఒక్కరే అని కొనియాడారు. అంబేద్కర్‌ను అంత గొప్పగా గౌరవించుకున్న ముఖ్యమంత్రి దేశంలో ఇంకెవరూ లేరని అన్నారు. దళితుల జీవితాల్లో అద్భుతమైన మార్పు తీసుకురావాలన్న లక్ష్యంతో లక్షలాది దళితులకు మేలు చేయాలన్న సంకల్పంతో దళిత బంధు పథకాన్ని కేసీఆర్ తీసుకొచ్చారని కేటీఆర్ తెలిపారు. దళిత బంధు పేరుమీద కేసీఆర్ రూ.10 లక్షల మాత్రమే ఇస్తున్నారని.. తాము అధికారంలోకి వస్తే రూ.12 లక్షలు ఇస్తామని చేవెళ్లలో ఏఐసీసీ ప్రెసిడెంట్ మల్లికార్జున ఖర్గే సమక్షంలో ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ ను రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్కలు ప్రకటించారని గుర్తుచేశారు. అన్ని ప్రభుత్వ పనుల్లో 26శాతం ఎస్సీ, ఎస్టీలకు ఇస్తామన్నారని.. దళిత, గిరిజనులు ఇండ్లు నిర్మించుకుంటే ఆరు లక్షలు ఇస్తామని ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ లో చెప్పారు. కానీ అధికారంలోకి వచ్చాక ఆరు పైసలు కూడా ఇవ్వని సిగ్గులేని ప్రభుత్వం రేవంత్ రెడ్డిది అని విమర్శించారు. ఈ శతాబ్దపు అతిపెద్ద మోసం తెలంగాణ కాంగ్రెస్ మేనిఫెస్టో అని కేటీ-ఆర్ విమర్శించారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చేతిలో అన్ని వర్గాల ప్రజలు దారుణంగా మోసపోయారని అన్నారు. రెండుసార్లు రైతుబంధును ఎగ్గొట్టిన రేవంత్ రెడ్డి, స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నాయన్న కారణంగా మొన్న రైతుబంధు వేశాడని అన్నారు. అరకొరగా రైతుబంధు వేసి సంబరాలు చేసుకోమంటు-న్న దిక్కుమాలిన ప్రభుత్వం ఇది అని విమర్శించారు. కేసీఆర్ రైతులకు రూ.10,000 ఇస్తే తాము రూ.15000 ఇస్తామన్నారని.. ముసలి వాళ్లకు ఇస్తున్న 2 వేల పెన్షన్ ను రూ.4000 చేస్తామన్నారని గుర్తుచేశారు. కేసీఆర్ ఇంట్లో ఒకరికి మాత్రమే పెన్షన్ ఇస్తున్నాడు తాము అధికారంలోకి వస్తే ఇద్దరికీ ఇస్తామన్నారన్నారు. అత్తకు 4,000, కోడలు 20,000 ఇస్తామన్నారు. కాని అధికారంలో వచ్చాక ఈ హామీల్లో ఒక్కదాన్ని కూడా అమలుచేయడం లేదని విమర్శించారు. రెండు లక్షల రుణమాఫీ చేస్తామన్నారు.. 50 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేయాల్సి ఉంటే దాన్ని చివరకు రూ.12 వేల కోట్లకు కుదించి అది కూడా సగమే చేశారని అన్నారు. ఆడబిడ్డలకు తులం బంగారం, నెలకు 2,500 రూపాయలు ఇవ్వడం లేదు. వడ్లకు బోనస్ ఇస్తామని అన్ని బోగస్ మాటలు చెప్పారని మండిపడ్డారు. కేసీఆర్, కేటీఆర్ ఇద్దరి ఉద్యోగాలు ఊడగొడితే మొదటి సంవత్సరం రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు. కానీ ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని విమర్శించారు.. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో పూర్తైన నియామకాలకు సిగ్గు లేకుండా ఆఫర్ లెటర్లు ఇస్తూ తామే ఇచ్చామని రేవంత్ రెడ్డి చెప్పుకుంటున్నాడు. మంది పిల్లల్ని నా పిల్లలని చెప్పుకుంటున్నారని మండిపడ్డారు. కేసీఆర్ అప్పులపాలు చేశారని కాంగ్రెస్ వాళ్లు అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని కేటీఆర్ అన్నారు. కరోనా లాంటి కష్టకాలంలో కూడా కేసీఆర్ గారు ఆపకుండా రైతుబంధు, కేసీఆర్ కిట్లు-, పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి, గురుకులాల్లో సన్న బియ్యం పెట్టారని గుర్తుచేశారు. ప్రభుత్వాన్ని నడిపే దమ్ము ఉన్నవారికే ఆదాయాన్ని తెచ్చే సత్తా ఉంటు-ంది. సంపద పెంచి పేదలకు పంచే తెలివి ఉంటు-ందని అన్నారు. రాహుల్ గాంధీ ఖాతాలో మాత్రమే టకీ టకీమని డబ్బులు పడుతున్నాయని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ఓటే తూటా. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటి బీఆర్ఎస్ ను గెలిపించుకుంటేనే అహంకారంతో విర్రవీగుతున్న రేవంత్ రెడ్డి, ఆయన తొత్తులుగా వ్యవహరిస్తున్న అధికారులకు బుద్ధి వస్తుందని అన్నారు. గురుకులాల్లో పిల్లలకు విషం పెడుతున్నారని.. రేవంత్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఇప్పటికే వంద మంది పిల్లలు బలి అయ్యారని కేటీ-ఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. వేములవాడకు వచ్చిన రేవంత్ రెడ్డి తిన్న భోజనం ఖరీదు ఒక ప్లేటు-కు లక్ష 35 వేల రూపాయలు. అందాల పోటీ-ల్లో ఒక్క ప్లేట్ భోజనానికి లక్ష రూపాయలు ఖర్చు చేసిన ప్రభుత్వానికి కనీసం వంద రూపాయలతో గురుకులాల పిల్లలకు మంచి భోజనం పెట్టాలన్న సోయి లేదని మండిపడ్డారు. కేసీఆర్ నాయకత్వంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నేతృత్వంలో తెలంగాణ గురుకులాలు ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అద్భుతంగా పనిచేశాయని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో తెర్లు అయిన తెలంగాణలో మళ్లీ బాగు చేసుకోవాలంటే కేసీఆర్ మళ్ళీ ముఖ్యమంత్రి కావాల్సిందే అని వ్యాఖ్యానించారు.

# జన్మదినం..జన్మధన్యం...

**పుట్టినరోజు ప్రపంచం పరిచయమైన దినం**
**ప్రతి పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమాలు చేయాలి**
**ఆర్భాటంగా కాకుండా ఆదర్శవంతంగా జన్మదినం జరుపుకోవాలి**
**ఎర్రోళ్ల ప్రవీణ్ జన్మదినం మాకెంతో ప్రత్యేకం**
**డాక్టర్ బరిగెల శివ**

**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

ఉద్యమ స్ఫూర్తిని ఆదర్శంగా భావించే మా ఆత్మీయ సోదరుడు ఎర్రోళ్ల ప్రవీణ్ జన్మదినం మాకెంతో ప్రత్యేకమని డాక్టర్ బరిగెల శివ అన్నారు.ఈ ప్రత్యేక జన్మదిన సందర్భంగా తన మనసులోని భావాన్ని వ్యక్తపరుస్తూ రచన రూపంలో అందించారు.

*సోదరా ఎర్రోళ్ల..*
*ప్రవీణ్ నీవు ఒక వ్యక్తి కాదు, ఒక భావం..*
*ఒక ఉద్యమం..బహుజనుల గుండెల్లో బతికే ఒక అజేయ శక్తి!*

*నీ మాటలో చైతన్యం ఉంది,*
*నీ కదలికలో మార్పు ఉంది,*
*నీ నాయకత్వంలో ఒక కొత్త భవిష్యత్తు ఉంది!*

*ఈ జన్మదినం నీకు*
*అమితమైన ఆరోగ్యం, అపారమైన విజయాలు,*
*అఖండమైన ప్రజాప్రేమను అందించాలి.*

*నీ ప్రతి అడుగు – బహుజనుల నడక,*
*నీ ప్రతి పోరాటం – మన సమాజానికి మార్గదర్శకం.*
*నీ జీవితం – మా తరాలకు దీపస్తంభం.*

*నీ సేవా పథం చిరకాలం నిలవాలి*
*నీ ఆశయాలు విజయవంతం కావాలని పూర్తిగా ఆకాంక్షించారు.*

ఈ ప్రత్యేక సందర్భంలో హైదరాబాదులో మిత్ర బృందం సమూహంగా ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో సోదర సమానులు ఎర్రోళ్ల ప్రవీణ్ చే కేక్ కట్ చేయించి జన్మదిన వేడుకలను జరిపించారు.ముఖ్యంగా యువత జన్మదిన వేడుకలను ఆదర్శవంతంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు.జన్మదినం మనకు మన తల్లిదండ్రులు ప్రపంచాన్ని పరిచయం చేశారని గుర్తుకు చేశారు.ప్రపంచంలో అందమైనవి ప్రకృతి, గాలి, నీరు, వాతావరణాలని వాటన్నిటిని ఫ్రీగా ఆస్వాదిస్తున్న మనం సమాజానికి చేయూతనివ్వాలని సూచించారు.ఆకృత్యాలతో కూడిన కార్యక్రమాలకు జన్మదిన వేడుకలను కారణాలుగా చూపించొద్దని తెలిపారు.ఎర్రోళ్ల ప్రవీణ్ లాంటి ఉద్యమ నాయకుడు సహచర అంబేద్కర్ ఆశయ సాధన యువకుడు తనకు సోదరుడుగా లభించినందుకు అత్యంత గర్వపడుతున్నాను అన్నారు.నేటి యువత పుట్టినరోజు వేడుకలు అనగానే ఊహలలోకంలో తేలి ఆడుతున్నారని గుర్తుచేశారు.మన తల్లిదండ్రులు మనకు ఎందుకు జన్మనిచ్చారో దానిని సంవత్సరానికి ఒకసారి జ్ఞాపకార్ధకంగా జన్మదినాన్ని ఆర్భాటం లేకుండా జరుపుకుంటూ సమాజానికి ఆదర్శంగా మలుచుకోవాలన్నారు.ప్రతి పుట్టినరోజు ఏదో ఒక ప్రత్యేకతను సంతరించుకునే విధంగా వ్యక్తిగత జీవితం పరిపక్వతతో కూడిన అభివృద్ధిని సాధించాలన్నారు.ఎర్రోళ్ల ప్రవీణ్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని దేవుడు తనకు ఆయురారోగ్యాలు ఆస్తి ఐశ్వర్యాలు కల్పిస్తూ పేద ప్రజల యోగక్షేమాల కొరకు అహర్నిశలు పనిచేస్తూ ఉద్యమించే ఉద్యమ బిడ్డగా అద్భుతమైన పేరు ప్రఖ్యాతలు సాధించాలని మనస్ఫూర్తిగా అభినందించారు.ఈ జన్మదిన వేడుకల్లో జై భీమ్ సంస్థ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# సోనియా లేఖ ఆస్కార్ లాంటిదని అనడం దారుణం

**తెలంగాణ ఆత్మగౌరవం రేవంత్ తాకట్టు**
**మండిపడ్డ బిఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకానంద**

**హైదరాబాద్,జూలై25(జై భీమ్ న్యూస్):**



బీసీ రిజర్వేషన్ల అంశం, సోనియా లేఖపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నాయకులు తీవ్రంగా మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్యే పట్నం వివేకానంద, బీఆర్ఎస్ నేత క్యామ్ మల్లేశ్ బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో రేవంత్ వ్యాఖ్యలను ఘాటుగా తప్పుబట్టారు. ఎమ్మెల్యే వివేకానంద మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి సోనియా గాంధీ రాసిన లేఖను తనకు ఆస్కార్ లాంటిదని రేవంత్ ప్రజలను తప్పు దోవ పట్టిస్తున్నారన్నారు. అందులో ఆమె కేవలం పవర్ పాయింట్ సమావేశానికి తాను హాజరు కాలేనన్న అంశాన్ని మాత్రమే ప్రస్తావించిందని పేర్కొన్నారు. సీఎం రేవంత్ గాంధీ కుటుంబానికి చిరునవ్వులు పండించే ప్రయత్నంలో ప్రజల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టారని ధ్వజమెత్తారు. బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కొత్త డ్రామాకు తెరలేపారని విమర్శించారు. సీఎం రేవంత్ అసత్యాలతో బీసీలకు 42 రిజర్వేషన్లు సాధ్యం కాదని తెలిసి కూడా ప్రజలను మభ్యపెడుతున్నారు. ఆయన నటనకు ఆస్కార్ అవార్డు ఇవ్వాల్సిందే, లేకపోతే భాస్కర్ అవార్డు అయినా ఇవ్వొచ్చు అన్నారు. ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్‌ను కించపరిచేలా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామని ఆయన అన్నారు. సీఎం రేవంత్ లాగా బ్యాగులు మోసి రాజకీయాల్లో పైకి రాలేదని, ప్రజాసేవతోనే మేము రాజకీయాల్లోకి వచ్చాం అని అన్నారు. ఇక బీఆర్ఎస్ నేత క్యామ్ మల్లేశ్ మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి అబద్ధాల ద్వారా అధికారంలోకి వచ్చారు. అటువంటి వారికి ఆస్కార్ అవార్డు ఇవ్వాలన్నారు. సీఎం రేవంత్ వ్యాఖ్యలు బీసీలను, సామాజిక గౌరవాన్ని అవమానించ డమేనని వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్ రెడ్డి, చేపలు పట్టేవారిని మంత్రి చేశాను, బట్టలు ఉతికేవారిని ఎమ్మెల్యే చేశానన్న వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. కేటీ-ఆర్ వ్యక్తిత్వంపై కాంగ్రెస్ నాయకులు దూషణలు చేస్తున్నారని మల్లేశ్ మండిపడ్డారు. కేటీ-ఆర్ హీరోయిన్లకు ఫోన్ చేస్తుంటే, మీరు డోర్ దగ్గర కావలిచేస్తున్నారా..? అంటూ కౌంటర్ వేశారు. అలాగే పార్టీ మారిన నేతలపై కూడా మల్లేశ్ తీవ్రంగా స్పందిస్తూ.. అలాంటి పిచ్చికుక్కలను తొండలెక్కించి కొట్టాలి.. రేవంత్ కూడా భవిష్యత్తులో వారిపై వాత పెడతాడన్నారు.

## సంపాదకీయం

# సమస్యలపై చర్చించే చిత్తశుద్ధి ఏదీ !

పార్లమెంటులో సమస్యపై ఎలా చర్చించాలన్న వ్యూహం కనబడడం లేదు. తాము వాయిదా తీర్మానాలు ఇస్తే చర్చ జరగాల్సిందే అన్న ధోరణిలో విపక్షలు ఉన్నాయి. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ఇది కుదరదు. వాయిదా తీర్మానాలు లేకున్నా అసవరమైన సందర్భాల్లో రూల్ పొజిషన్‌ను బట్టి సమస్యలపై చర్చకు అవకాశం ఉంది. దీనిని ఉపయోగించుకోవడంలో విపక్షాలు విఫలం అవుతున్నాయి. ఎందుకంటే ఐదురోజులుగా పార్లమెంట్ ఎలాంటి కార్యలాపాలు లేకుండా సాగుతోంది. అనేక అంశాలు చర్చించాల్సి ఉంది. వారు కోరుకుంటునన బీహార్ ఓటరల్ జాబితాయే గాకుండా అనేక అంశాలు ఉన్నాయి. వాటిని ఎలా చర్చించాలో ప్రణాళిక లేకుండా పోతోంది. తమ గొంతు నొక్కుతున్నారని విపక్షనేత రాహుల్ చెప్పడం సిగ్గుచేటు.రూల్ ప్రకారం పోతే ప్రభుత్వమే దిగివస్తుంది. చచ్చినట్లు అంశం ఏదైనా చర్చిస్తారు. సమాధానం ఇస్తారు. అలా చేయడంలో విపక్ష పార్టీలో విఫలం అవుతున్నాయి. కేవలం వాయిదా తీర్మానాలు ఇవ్వడం, సభను అడ్డుకోవడం, బయటకు వచ్చి మీడియాతో మాట్లాడడం మాత్రమే చేస్తున్నారు. నిజానికి జాతీయ జలవిధానం, నదుల అనుసంధానం, రైతుల సమస్యలు చర్చించడానికి సమయం కావాలి. వీటిని ఎజెండగా చేసుకోవాలి. రైతుల సమస్యలను పట్టించుకునే దిశగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కీలక నిర్ణయాలు తీసుకోవాలి. ఏటా ఒక విధానంగా గాకుండా, రుణ మాఫీలు అవసరం లేని విధంగా రైతులు స్వయం సమృద్ధిగా ఎదిగేలా చేయాలి. విత్తనాలు, పురుగు మందుల వ్యాపారస్థులు నకిలీలతో రైతులను నిలువునా ముంచుతున్నారు. అధికారులు చోద్యం చూస్తున్నారు. బ్యాంకు అధికారులు, ఏజెంట్లు కలిసి రైతులకిచ్చే ఋణాలలో కోత పెడుతున్నారు. అడ్తిదారులు, కమిషన్ ఏజెంట్లు, మార్కెట్ అధికారులు, అంతిమంగా అందరూ రైతులను ముంచడానికే సిద్దంగా ఉంటున్నారు. రైతుల సమస్యలు రాజకీయ పక్షాలకు ప్రచార కార్యక్రమంగానే మిగిలిపోయాయి. పాలకపక్షం అయినా, ప్రతిపక్షం అయినా రైతుల సమస్యలను పరిష్కరిం చడానికి చిత్తశుద్ధితో ఆలోచించడం లేదు. గిట్టుబాటు ధరలు లేక వచ్చిన ఆదాయం కూలీల ఖర్చుకు సరిపోతుంది. లక్షలాది మంది రైతులు వర్షాలు కురిసి కాలం కలసివచ్చినా ధరలు రాక నష్టపోతున్నారు. వీటికితోడు భారీ వర్షాలు దేశాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. వర్షాల ద్వారా మనం పాఠాలు నేర్చుకోవాలి. వరదలను నివారించి, నీటిని నిల్వ చేసుకునే పద్ధతలను అవలంబించాలి. దేశవ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు వాగులు వంకలు పొంగుతున్నాయి. జలాశయాలు నిండుకుండల్లా మారాయి. ప్రాజెక్టుల నుంచి నీరు విడుదల చేయడంతో మళ్లీ సముద్రంలోకి నీరు చేరు తోంది. ముందస్తు ప్రణాళికలు లేకపోవడంతో దేశంలో నీటి యాజమాన్యం సరిగా లేదని ఏటా కురుస్తున్న వర్షాలు స్పష్టం చేస్తున్నాయి. దీనికితోడు అనేక జలాశయాల్లో పూడిక పేరుకుని పోతోంది. ఏటేటా వర్షాలతో ఒండ్రు చేరుతోందని నిపుణులు చెబుతున్నారు. ఉత్తరాదిలో అనేక నదులు ఉప్పొంగాయి. చివరకు మళ్లీ నీరు సముద్రానికి చేరింది. తాజాగా కూడా అలాంటి పరిస్థితిని చూస్తున్నాం. ఇప్పటికైనా పాలకులు జాతీయ జలవిధానం రూపొందించాల్సి ఉంది. పార్లమెంటులో ఇలాంటి సమస్యలు చర్చకు రావడం లేదు. ఎంతసేపు ఓటు బ్యాంక్ రాజకీయాలు తప్ప సమస్యలపై ఎంపిలకు అవగాహన లేకుండా పోతోంది. అలాగే వర్షాలతో నష్టపోయిన రైతులకు అండగా నిలిచి వారిని ఆదుకునే ప్రయత్నం చేయాలి. వ్యవసాయం పై కూడా జీతాయ విధానంతో ముందుకు సాగాలి. వ్యవసాయాన్ని లాభసాటి చేసేలా, దిగుబడులు తగ్గించుకుని మన రైతులను ప్రోత్సహిచేలా చూసుకోవాలి. వివిధ రాష్ట్రాల్లో చెరువులను మింగిన పాపానికి ఇటీవల కురిసిన వర్షాలకు నగరాలు, పట్టణాలు, గ్రామాలు నీట మునిగాయి. ఇదంతా పాలకుల పాపం కాక మరోటి కాదు. ఈ క్రమంలో గొలుసుకట్టు చెరువులను రక్షించు కోవాలి. పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకుని కనీసం ఇప్పటి నుంచయినా నీటి అవసరాలను గుర్తించి పొదుపు చేయడం అలవాటు చేసుకో వాలి. వ్యవసాయ ఉత్పత్తులను పెంచి విదేశాలకు ఎగుమతులు చేసే విధంగా సన్నద్ధం కావాలి. ఆర్థికమాంద్యం ముంచుకొస్తున్న వేళ కేంద్రం ఇప్పటి నుంచే చర్యలు తీసుకోవాలి. వ్యవసాయ రంగం పురోగమిస్తే, ధాన్యం దిగుబడులు తగ్గితే తప్ప భారత ఆర్థికరంగం పురోగ మించదు. ఇప్పటికే వరిధాన్యం ఇబ్బడిముబ్బడిగా పండించడం వల్ల గోదాముల్లో మగ్గి పోతోంది. వాటిని వాడుకునే విధంగా కార్యక్రమాలు అమలు చేసుకోవాలి. అదేపనిగా వరి పండించకుండా ఇతర పంటలపైనా ప్రోత్సాహం కల్పించాలి. ఆధునిక వ్యవసాయం దిశగా పురోగమించాలి. నిరుద్యోగం పెరిగడంతో.. ప్రజలు ఉపాధి కోసం ఎదురు చూస్తున్నారు. వారిని వ్యవసాయం వైపు మళ్లించేలా పథకాలు చేపట్టాలి. తక్షణ ఉపాధికి ఇదొక్కటే ప్రత్యామ్నాయం కాగలదు. దీంతో ఆహార ఉత్పత్తులు కూడా పెరగ గలవు. కరువులు వచ్చినా, అధికంగా వర్షాలు కురిసినా రైతుల దుర్భర పరిస్థితులలో ఎలాంటి మార్పు కనిపించడం లేదు. మరోవైపు ప్రతి సంవత్సరం వేలాది మంది రైతులు పట్టణాలకు వలస వెళ్ళి దినసరి కూలీలుగా మారుతున్నారు. ప్రధానంగా అనేకరకాల పప్పు ధాన్యాలు, వంట నూనెల దిగుమతులను పూర్తిగా నిషేధించుకుని, దేశీయంగా పండించుకునేలా వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి. రైతులనే ప్రోత్సహించి పంటలనే కాపాడుకునేలా రైతాంగ విధానాలపై చర్చ చేయాలి. రైతులకి మేలు చేస్తానన్న ప్రభుత్వాల ప్రకటనలు ఆచరణలోకి రావడం లేదు. అంతెందుకు రైతులకు గిట్టుబాటును మించి ధరలు దక్కేలా చేస్తామన్న ప్రధాని మోడీ వాగ్దానాన్ని నెరవేర్చగలగాలి. వ్యవసాయ ఉత్పత్తి వ్యయాలు అనేక రెట్లు పెరిగిపోవడంతో పాటు విత్తనాల దగ్గర నుంచి నకిలీలు రైతులను కుంగదీస్తున్నాయి. ఈ విధానాలనే పార్లమెంటులో చర్చించడం లేదు. రాజకీయ పార్టీల ప్రాధాన్యాలు మారాలి. ప్రజల సమస్యలను ఎంచుకున ముందకు సాగితేనే మంచిది.

# శ్రాణమాసం ఆరంభం

### శుభకార్యాలకు మంచి రోజులు

**విశాఖపట్టణం,జూలై25(జై భీమ్ న్యూస్)**

గురువారంతో ఆషాఢ మాసం వెళ్లిపోయింది. మహిళలు ఎంతో పవిత్రంగా భావించే శ్రావణమాసం శుక్రవారం నుండి ప్రారంభం అయ్యింది. ఈ సంవత్సరంలో మాసం తొలిరోజునే శుక్రవారం కావడంతో ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఇక శుక్రవారం నుంచి కొనసాగే శ్రావణంలో ఎన్నో పర్వదినాలు పలకరించనున్నాయి. నాగుల చవితి, మంగళగౌరీ వ్రతం, వరలక్ష్మి వ్రతం, రాఖీ పౌర్ణమి రానున్నాయి. పౌర్ణమి నుంచి రాఘవేంద్రస్వామి ఆరాధనోత్సవాలు జరుగనున్నాయి. కృష్ణాష్టమి పర్వదినాలు రానున్నాయి. ఈ మాసమంతా వైష్ణవాలయాల్లో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరుస్తుందనడంలో సందేహం లేదు. పూలమార్కెట్లకు శ్రావణ శోభ వచ్చింది. ఆనందపురం మండలంలోని వేములవలస రోజువారీ పూలమార్కెట్‌కు శ్రావణ శోభ సంతరించుకుంది. శుక్రవారం నుంచి శ్రావణమాసం ప్రారంభం కావడంతో మార్కెట్‌కు కొనుగోలుదారుల తాకిడి అధికమైంది. వరలక్ష్మి వ్రతానికి సంబంధించిన పూజా సామాగ్రిని కొనుగోలు చేయడానికి నగరం నుంచి మహిళలు అధికసంఖ్యలో వస్తున్నారు. దీంతో మార్కెట్‌లో అమ్మకాలు జోరుగా ఊపందుకున్నాయి. ఆషాఢమాస ప్రభావంతో ఇప్పటివరకు బోసి పోయిన మార్కెట్ శ్రావణమాస రాకతో వ్యాపారస్తుల్లో నూతనోత్సాహం సంతరించుకుంది. ఇక్కడి ఆలయాల్లో కూడా అమ్మవారికి ప్రత్యేక పూజలకు ఏర్పాట్లు చేస్తున్నారు.

# శ్రావణమాసం ఆరంభం

### వ్రతాలు, నోములకు పెద్దపీట

**తిరుమల,జూలై25(జై భీమ్ న్యూస్):**

తెలుగు మాసాల్లో ఐదో మాసం శ్రావణ మాసం. శ్రావణ మాసం వర్ష ఋతువులో వస్తుంది.. కనుక విరివిగా వర్షాలు కురుస్తాయి. ఈ నెల హిందువుల లోగిళ్ళు ఆలయాలను తలపిస్తాయి. విష్ణువు, లక్ష్మీదేవులకు అత్యంత ఇష్టమైన మాసం శ్రావణ మాసం.. ఈ నెలలో మహిళలు వ్రతాలు, నోములు, పూజలను ఆచరిస్తారు. ఈ నెలలలో ఆచరించే పూజల వలన విశేష ఫలితాలు లభిస్తాయని పెద్దల చెబుతారు. పౌర్ణమి రోజున చంద్రుడు శ్రవణ నక్షత్రంలో ఉంటాడు.. కనుక ఈ మాసానికి శ్రావణ మాసం అని పేరు వచ్చింది. శ్రీ మహావిష్ణువు జన్మనక్షత్రం శ్రవణ నక్షత్రం.. ఈ నక్షత్రం పేరుతొ ఏర్పడిన శ్రావణమాసం అని.. ఈ మాసంలో చేసే పూజలు అత్యంత ఫలప్రదమని పురాణాల కథనం. లక్ష్మి ప్రదమైన మాసం.. శ్రావణ మాసం ఈ ఏడాది జూలై 25 వ తేదీ శుక్రవారం నుంచి ప్రారంభం అయ్యింది. శ్రావణ మాసం వచ్చిందంటే చాలు మహిళలు ఆనందిస్తారు. తొలిరోజే శుక్రవారంతో ప్రారంభం కావడం విశేషం. ఇకపోతే శ్రావణం ప్రధానంగా వ్రతాలు, నోములకు ప్రసిద్ది. మంగళవారం మంగళగౌరి వ్రతం.. ఈ మాసంలో మంగళవారం రోజున మంగళ గౌరీ వ్రతాన్ని ఆచరిస్తారు. పార్వతి దేవికి మరొక పేరు గౌరీ దేవిని పూజిస్తారు. ముఖ్యంగా కొత్తగా పెళ్ళయిన వధువులు.. తప్పనిసరిగా ఈ వ్రతాన్ని చేస్తారు. ఈ వ్రతాన్ని ఆచరించడం వల్ల మహిళలు నిండు ముత్తయిదువులుగా జీవిస్తారని ప్రతీతి. ఈ మాసంలో శ్రీ వరలక్ష్మి దేవిని పూజిస్తూ.. ప్రతి శుక్రవారం వరలక్ష్మి వ్రతాన్ని ఆచరిస్తారు. ముఖ్యంగా పూర్ణిమ ముందు వచ్చే శుక్రవారం రోజున మహిళలు వరలక్ష్మీవ్రతాన్ని ఆచరిస్తారు. ఈ రోజున వరలక్ష్మీ దేవతను పూజిస్తే అష్టలక్ష్మి పూజలకు సమానమని నమ్మకం. అంతేకాదు ఈరోజున లక్ష్మీదేవిని పూజిస్తే అష్టయిశ్వర్యాలైన సంపద, భూమి, శిక్షణ, ప్రేమ, కీర్తి, శాంతి, సంతోషం, శక్తి వంటివి లభిస్తాయని ప్రగాఢ విశ్వాసం. లక్ష్మీదేవి అనుగ్రహంతో కుటుంబం సుఖ సంతోషాలతో నెలకొంటుందని విశ్వాసం. దీపావళి తర్వాత జరుపుకొనే నాగులచవితి లాగ.. కొన్ని ప్రాంతాల్లో నాగుల పంచమిని జరుపుకుంటారు. ఈ రోజున నాగులకు పూజలను నిర్వహిస్తారు. పుట్ట వద్దకు వెళ్ళి పాలు పోసి, నాగ దేవతను పూజిస్తారు. ఉపవాసం ఉంటారు. శ్రావణశుద్ధ ఏకాదశిని పుత్రదా ఏకాదశి లేదా లలిత ఏకాదశి అంటారు. సంతానం లేనివారు వ్రతాన్ని ఆచరించడం శుభఫలితాను ఇస్తుంది. అంతేకాదు ఈరోజున గొడుగు దానమిస్తే విశేష ఫలితాన్ని పొందవచ్చని పురాణాలు పేర్కొన్నాయి. శ్రావణ రాఖీపూర్ణిమ లేదా జంధ్యాల పౌర్ణమి రోజు తన సోదరిని మేలు కోరుతూ సోదరి.. సోదరుని చేతికి రాఖీ కట్టే పండుగే ఈ రాఖీ పూర్ణిమ. అన్నదమ్ములకు రాఖీ కట్టి, నుదుట బొట్టు పెట్టి అనంతరం మిఠాయిలను తినిపిస్తారు. సోదరుడు సోదరిని ఆశీర్వదించి కానుకలివ్వడం ఆనవాయితీ. దీనినే జంధ్యాల పౌర్ణమి అని కూడా అంటారు. యజ్ఞోపవీతాన్ని విసర్జించి కొత్తది ధరించడం ఆచారం. అందుకనే ఈ పౌర్ణమిని జంధ్యాల పూర్ణిమ అని కూడా అంటారు. శ్రావణ పున్నమి రోజున శ్రీమహావిష్ణువు వేదాలను రక్షించడం కోసం హయగ్రీవ రూపం ధరించినట్లు పురాణాలు పేర్కొన్నాయి. అందుకనే ఈరోజున కొన్ని ప్రాంతాల వారు హయగ్రీవ జయంతిగా జరుపుకుంటారు. అయన అనుగ్రహం కోసం పూజలు నిర్వహించి.. శనగలు, ఉలవలతో గుగ్గిళ్ళు చేసి నైవేద్యంగా సమర్పిస్తారు. తుంగభద్రానది తీరంలో మంత్రాలయంలో కొలువైన శ్రీ గురు రాఘవేంద్రస్వామి జయంతి వేడుకలను శ్రావణ కృష్ణ విదియరోజున ఘనంగా నిర్వహిస్తారు. దుష్టశిక్షణ.. శిష్టరక్షణ కోసం శ్రీ మహావిష్ణువు ఎత్తిన ఎనిమిదో అవతారమే శ్రీకృష్ణ అవతారం. శ్రీకృష్ణపరమాత్మ జన్మించిన రోజు శ్రీకృష్ణాష్టమి. ఈరోజుని కృష్ణాష్టమి గా దేశ వ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటారు. ఈరోజు ఉట్టికొట్టడం ఆచారం. ఈ మాసంలో బహుళ పక్షంలో వచ్చే ఏకాదశిని కామిక ఏకాదశి అని అంటారు. ఈరోజున నవనీతాన్ని (వెన్న) దానం చేయడం వలన ఆర్థిక ఇబ్బందులు తొలగుతాయని నమ్మకం. శ్రావణ మాసములో కృష్ణపక్ష అమావాస్యని పొలాల అమావాస్యగా పిలుస్తారు. సంతానం కోసం ఈరోజున మహిళలు ప్రత్యేక పూజను నిర్వహిస్తారు. ఈరోజున అమ్మవారిని పూజిస్తే.. పిల్లలు కలుగుతారని నమ్మకం.





# సరిహద్దులో పేలిన ల్యాండ్ మైన్

### పేలుడు ధాటికి జవాన్ మృతి

**శ్రీనగర్,జూలై25(జై భీమ్ న్యూస్):**

జమ్మూ కాశ్మీర్‌లో తీవ్ర విషాద ఘటన చోటు చేసుకుంది. పూంచ్ జిల్లాలోని నియంత్రణ రేఖ వెంబడి ల్యాండ్‌మైన్ పేలింది. మందు పాతర పేలుడు ధాటికి ఒక భారత జవాన్ మృతి చెందగా.. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. అధికారుల వివరాల ప్రకారం.. పూంచ్ జిల్లాలోని కృష్ణ ఘాటి ప్రాంతంలో శుక్రవారం (జూలై 24) రోజు మాదిరిగానే సైనికులు కుంబింగ్ నిర్వహించారు. ఈ క్రమంలోనే ఎప్పుడో అమర్చిన ల్యాండ్ మైన్ బ్లాస్ట్ అయ్యింది. పేలుడి తీవ్రతకు7 ఓఆ‌ఞ రెజిమెంట్‌కు చెందిన అగ్నివీర్ జవాన్ లలిత్ కుమార్ ప్రాణాలు కోల్పోగా జూనియర్ కమిషన్డ్ ఆఫీసర్ తో సహా మరో ఇద్దరు గాయపడ్డారు. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించామని, చికిత్స కొనసాగుతోందని తెలిపారు. ప్రస్తుతం వారి హెల్త్ కండిషన్ నిలకడగానే ఉందని వెల్లడించారు. కాగా, జమ్మూ కాశ్మీర్‌లోని నియంత్రణ రేఖ వెంబడి ల్యాండ్‌మైన్ పేలుళ్లు కొత్తేమీ కాదు. 2025, మే నెలలో కూడా ఇలాంటి సంఘటనే ఒకటి చోటు- చేసుకుంది. పూంచ్ జిల్లాలోని ఎల్‌ఓసీ వెంబడి ల్యాండ్ మైన్ పేలి ఓ జవాన్ తీవ్రంగా గాయపడ్డాడు. దిగ్వార్ సెక్టార్‌లోని ఫార్వర్డ్ ప్రాంతంలో సైనికులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఈ దుర్ఘటన జరిగింది.

# రాజ్యసభ సభ్యుడిగాకమల్ ప్రమాణం

**న్యూఢిల్లీ,జూలై25(జై భీమ్ న్యూస్):**

నటుడు కమల్ హాసన్ సహా తమిళనాడు నుంచి కొత్తగా ఎన్నికైన నలుగురు రాజ్యసభ సభ్యులు శుక్రవారం రాజ్యసభ సభ్యులుగా ప్రమాణస్వీకారం చేశారు. ప్రమాణస్వీకారం చేసిన ఇతర ముగ్గురు ఎంపీలు రాజాతి, ఎస్‌ఆర్. శివలింగం, పి.విల్సన్. కమల్ హాసన్ ఎంఎన్‌ఎం పార్టీకి చెందినవారు కాగా, మిగిలిన ముగ్గురు డిఎంకెకి చెందినవారు. నలుగురు సభ్యులు తమిళంలో ప్రమాణస్వీకారం చేశారు. తమిళనాడుకు చెందిన ఆరుగురు సభ్యులు గురువారం తమ పదవీకాలం పూర్తయిన తర్వాత పదవీ విరమణ చేశారు.

# మెట్రోపై కన్సెల్టీలతో అవగాహన

**విజయవాడ,జూలై25(జై భీమ్ న్యూస్):**

విశాఖపట్నం, విజయవాడ మెట్రో ప్రాజెక్టులకు నిధుల కేటాయింపునకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలపడంతో దానికి సంబంధించిన ప్రక్రియ ఊపందుకుంది. మెట్రో ప్రాజెక్టు, పర్యవేక్షణ, సాంకేతిక సహకారంపై కన్సల్టెన్సీలతో శుక్రవారం అవగాహన ఒప్పందం కుదిరింది. మంత్రి నారాయణ సమక్షంలో ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్, సిస్ట్రా, టిప్సా కన్సల్టెన్సీల ప్రతినిధులు అవగాహన ఒప్పందాలపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. విశాఖ, విజయవాడ మెట్రో మొదటి దశ పనుల్ని మూడేళ్లలో పూర్తి చేస్తామని తెలిపారు. విశాఖ మెట్రో ఫేజ్ 1లో భాగంగా 46.23 కి.మీ పనులకు -టె-ండర్లు పిలిచినట్లు- చెప్పారు. ఫేజ్ 2లో మరో 30 కి.మీ ఉంటు-ందన్నారు. విజయవాడ మెట్రోకు రెండు రోజుల్లో టెండర్లు పిలుస్తామని తెలిపారు.

# ఉచిత బస్సులో ఇన్ని కొర్రీలా

**విజయవాడ,జూలై25(జై భీమ్ న్యూస్):**

ఆంధ్రప్రదేశ్ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం నిబంధనలపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శలు గుప్పించారు. చిన్న పథకానికి ఇన్ని కొర్రీలు ఎందుకని అంటూ ప్రశ్నించారు. ఈ మేరకు ఆమె తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ పెట్టారు. చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలు సూపర్ ఫ్లాప్ అన్నారు. ఆగస్ట్ 15న మహిళలకు ఉచిత బస్సు అంటున్నారు. ఉచిత బస్సు పథకం జిల్లాల వరకే పరిమితం చేస్తారట. చిన్న పథకానికి ఇన్ని కొర్రీలు ఎందుకు?. రాష్ట్రం మొత్తం ఉచిత ప్రయాణం కల్పిస్తే మీకు జరిగే నష్టం ఏంటి?. రాష్ట్రంలో రోజుకు 16 లక్షల మంది మహిళలు ప్రయాణిస్తున్నారని ఆర్టీసీ చెప్తుంది. ఒక జిల్లా నుంచి మరో జిల్లాకి వెళ్లడానికి ఉచితం ఎందుకు ఇవ్వరు?. తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల మాదిరిగా రాష్ట్రం మొత్తం ఉచితంగా ప్రయాణం కల్పించండని ఆమె సూచించారు.

# వ్యవసాయం అతిపెద్ద ఉత్పాదక రంగం

### దానిని ప్రోత్సహిస్తే ఆర్థిక పురోగతి

**న్యూఢిల్లీ,జూలై27(జై భీమ్ న్యూస్):**

స్వవిప్లవానికి నాంది పలికేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలకు పూనుకోవాల్సిన అవసరం ఉంది. వ్యవసాయరంగ నిపుణులు ఇదే అభిప్రాయ పడుతున్నారు. నిరుద్యోగులు గ్రామాలకు తరలాలని, వారిని ఆదరించి వ్యవసాయం వైపు మళ్లించాలని అన్నారు. అలా చేయడం వల్ల వ్యవసాయంరంగం అతిపెద్ద ఉత్పాదక రంగంగా మారగలదని అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పెంచితే మంచిదని అంటున్నారు. బహుళజాతి కంపెనీలకూ ఎర్ర తివాచీలు పరుస్తున్న ప్రభుత్వాలు రైతులను అనుత్పాదక రంగాలుగా చూస్తున్న తీరు దారుణం కాక మరోటి కాదు. రైతులను ఓటు బ్యాంకుగా చూడకుండా మనకు పట్టెడు అన్నం పెట్టే తల్లిగా చూసుకోవాలి. ఇకపోతే విదేశాల నుంచి నూనెల దిగుమతి వేరుశనగ రైతులకు శరాఘాతంగా మారింది. పంటల విధానంలో శాస్త్రీయ దృక్పథం లోపించడం, సేంద్రియ ఎరువుల బదులు రసాయన ఎరువులు వాడడం వల్ల భూమి సారం తగ్గుతోంది. ఏ పంటపండించినా గిట్టుబాటు ధరలు లభించడం లేదు. రైతులని కాపాడుకుని, వ్యవసాయాన్ని పండగ చేస్తామంటున్న ప్రభుత్వాలు ఆ దిశగా అడుగులు వేయాలి. చిత్తశుద్ధితో పనిచేసే వ్యవస్థను రూపొందిం చాలి. ఈ ఆధునిక ఆర్థిక వ్యవస్థలో రైతుల సమస్యలు మరింత జఠిలం అవుతున్నాయే తప్ప పరిష్కారం కావడం లేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టమైన వ్యవసాయిక విధానం లేకపోవడం రైతుల పాలిట శాపంగా మారిపోయింది. ఫ్రీ మార్కెట్ అనేది ఒక అభూత కల్పన మాత్రమే అయ్యింది. దేశ ఆర్థిక వ్యవస్థ 8నుంచి 9శాతం వరకూ వృద్ధి జరుగుతున్న ప్పటికీ, వ్యవసాయ ఉత్పత్తులు పెరుగుతన్నా రైతుల ఆర్థిక వ్యవస్థ మాత్రం బాగుపడడం లేదు. ఇబ్బడిముబ్బడిగా ఆహారధాన్యాలను దిగుమతి చేసుకోవడం కూడా రైతులకు శాపంగా మారింది. కల్తీలు కూడా రైతును కాటేస్తున్నాయి. మన అసవరాలకు సరిపడా కందులు, మిరప, ఇతర పంటలను రైతులు చెమటోడ్చి పండించినా వాటిని కొనుగోలు చేయడం లేదు. ఇతర దేశాల నుంచి ఆహార ధాన్యాల దిగుబడి తక్షణం ఆగిపోవాలని అన్నారు. ఆర్థిక పునరుత్తేజానికి, వృద్ధిరేటును పెంచడానికి నవతరం సంస్కరణలు అవసరమని తెలిపారు. విద్యుత్తు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ (ఎన్‌బీఎఫ్‌సీ)ల రంగాల సమస్యలు సత్వరం పరిష్కరించాల్సి ఉందని, ప్రైవేటు పెట్టుబడులు పెరిగేందుకు సరికొత్త సంస్కరణలు అవసరమని తెలిపారు. ప్రైవేటురంగ విశ్లేషకుల నుంచి వృద్ధిరేటు అంచనాలు వేర్వేరుగా ఉంటున్నాయని, వీటిల్లో చాలావరకు ప్రభుత్వ అంచనాల కంటే తక్కువగా ఉంటున్నాయని గుర్తు చేశారు. ఆర్థిక వ్యవస్థ మందగమనం తీవ్ర ఆందోళనకరమని, పరిష్కారానికి నూతన సంస్కరణలు అవసరమని నిపునుల హెచ్చరికలు పట్టించుకోవడం లేదు. విద్యుత్తు, ఎన్‌బీఎఫ్‌సీ రంగాల్లో సత్వరం సమస్యలు పరిష్కరించాలి. ప్రైవేటు రంగం నుంచి పెట్టుబడులు వచ్చేలా దీర్ఘకాలిక దృక్పథం కలిగిన సంస్కరణలూ కావాలి. ప్రోత్సాహకాలు, ఉద్దీపనలు తాత్కాలికంగా మాత్రమే ఉపకరిస్తాయి. ఇప్పుడు మెరుగైన విధానం కాదు, ప్రత్యేక విధానం కావాలి.

# తెలంగాణలో ఫోన్లు ట్యాప్ చేస్తున్నారు

### ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆరోపణ

**హైదరాబాద్,జూలై25(జై భీమ్ న్యూస్):**

సీఎం రేవంత్ రెడ్డి దౌర్జన్యంగా వ్యవహరిస్తున్నారని ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ నేత పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ నేతల ఫోన్లను ట్యాపింగ్ చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్, బీజేపీ నేతల ఫోన్లు కూడా ట్యాప్ అవుతున్నాయని ఆరోపించారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్, కేటీ-ఆర్, హరీశ్‌రావు ఫోన్లను ట్యాపింగ్ చేస్తున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి డ్రామాలు ఆడటం తప్ప.. ఒక్క పనికూడా చేయడం లేదని పాడి కౌశిక్ రెడ్డి విమర్శించారు. ప్రైవేటు- హ్యాకర్లతో హీరోయిన్ల ఫోన్లకు రేవంత్ రెడ్డి హ్యాక్ చేయిస్తున్నారని ఆరోపించారు. మైహోంభుజాలో ఏ హీరోయిన్ దగ్గరకు వెళ్లావో కూడా మాకు తెలుసని సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి అన్నారు. నువ్వు తిరిగిన 16 మంది విషయాలు కూడా తెలుసని స్పష్టం చేశారు. ఫోన్లు ట్యాపింగ్ చేస్తున్నందుకు రేవంత్ రెడ్డిపై ఈడీ, సీబీఐ విచారణ చేయాలని కోరారు. బ్రోకర్లతో కలిసి సినీ ఇండస్ట్రీలో ఉన్న వారి ఫోన్లను రేవంత్ రెడ్డి ట్యాపింగ్ చేయిస్తున్నారని ఆరోపించారు. తన ఫోన్ హ్యాక్ చేస్తున్నారని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ కేసు నమోదు చేయలేదని తెలిపారు. తన భార్య ఫోన్ కూడా హ్యాక్ చేశారని పేర్కొన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

## బెంగాల్ తీరం దాటిన వాయుగుండం

**నాలుగు రోజుల పాటు తేలికపాటి వర్షాలు**

**హైదరాబాద్,జూలై25(జై భీమ్ న్యూస్):**

వాయువ్య బంగాళాఖాతం, బెంగాల్ తీర ప్రాంతంలో ఏర్పడిన వాయుగుండం పశ్చియ వాయువ్య దిశగా కదిలి ఉదయం బెంగాల్–బంగ్లా తీరాలను దాటిందని వాతావరణశాఖ తెలిపింది. సాగర్ ద్వీపానికి 80 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉందని పేర్కొంది. రాబోయే 24గంటల్లో ఉత్తర ఒడిశా, జార్ఖండ్ మీదుగా వాయువ్య, పశ్చిమ దిశగా కదిలే అవకాశం ఉందని తెలిపింది. ఉత్తరప్రదేశ్, ఉత్తర ఛత్తీస్‌గఢ్, ఒడిశా మీదుగా వాయుగుండం కేంద్రం వరకు ఉపరితల ద్రోణి సగటు–సముద్రమట్టానికి 4.5 కిలోమీటర్ల ఎత్తు వరకు కొనసాగుతుందని పేర్కొంది. ఇదిలా ఉండగా.. రాగల నాలుగురోజులు రాష్ట్రంలో తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. శుక్రవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జయశంకర్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, హన్మకొండ, జనగాం, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని పేర్కొంది. శనివారం రాష్ట్రవ్యాప్తంగా అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, బలమైన ఈదురుగాలులతో కూడిన వానలు పడే అవకాశాలున్నాయని వివరించింది. ఆదివారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వివరించింది. సోమవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24 గంటల్లో రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిశాయి.

## జేఎన్ఎస్ స్టేడియాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్





**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

జేఎన్ఎస్ స్టేడియాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ పరిశీలించారు. ఈ సందర్భంగా స్టేడియాన్ని ఆమె కలియతిరిగారు. జేఎన్ఎస్ స్టేడియంలోని వసతి సౌకర్యాలను కలెక్టర్ డివైఎస్ఓ అశోక్ కుమార్ ను అడిగి తెలుసుకున్నారు. మొదటగా అథ్లెటిక్ ట్రాక్ ను పరిశీలించారు. అనంతరం బాలబాలికల హాస్టల్ గదులను తనిఖీ చేశారు. అలాగే స్టేడియంలోని మేస్ హాస్టల్ ను, గ్యాలరీలను పరిశీలించారు. జేఎన్ఎస్ స్టేడియంలో క్రీడా వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే హనుమకొండ జేఎన్ఎస్ లో త్వరలో ఏర్పాటు చేసే తాత్కాలిక స్పోర్ట్స్ స్కూల్ సౌకర్యాలు ఏర్పాటుపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా యువజన క్రీడా అధికారి గుగులోతు అశోక్ కుమార్, ఇంజనీరింగ్ అధికారులు, కోచ్ లు, సిబ్బంది పాల్గొన్నారు.

## వరంగల్ ట్రాఫిక్ నూతన ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన సుజాత కే

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**



వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు శుక్రవారం వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నూతన ఇన్స్పెక్టర్ గా కోడూరి సుజాత బాధ్యతలు స్వీకరించారు.

# హైదరాబాద్‌లో జరిగే బి.ఆర్.ఎస్.వి.విద్యార్థి సదస్సును విజయవంతం చేయండి





**కేయు.బి ఆర్ఎస్వి ఇంచార్జి డాక్టర్ :జట్టీ రాజేందర్**

**జై భీమ్ న్యూస్ కాకతీయ యూనివర్సిటీ**

బిఆర్ఎస్వి రాష్ట్ర సదస్సు కరపత్రాలను కేయూ మొదటి గేటు వద్ద బిఆర్ఎస్వి నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రేపు 26.07.2025.హైదరాబాద్ లో బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో జరిగే విద్యార్థి సదస్సును విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శరత్ చంద్ర,యూనివర్సిటీ ఇంఛార్జ్ జెట్టి రాజేందర్ పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయంతం చేయాలని పిలుపు నివ్వడం జరిగింది.గడిచిన రెండేళ్ళ కాంగ్రెస్ పాలనలో విద్యారంగం కుంటుపడిందని,విద్యార్థులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని వారు అన్నారు,విద్యార్థి సదస్సు లో విద్యారంగ సమస్యలను చర్చిండం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, డా:పామకుల కొమురయ్య కలకోట్ల సుమన్,కో ఆర్డినేటర్లు అరూరి రంజిత్, లంక రాజగోపాల్, యూనివర్సిటీ నాయకులు కందికొండ తిరుపతి,కొనుకటి ప్రశాంత్,పస్తం అనిల్,సునీల్,విజయ్,రమేష్,అనిల్,రాజు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ డీసీపీ డ్రంకెన్ డ్యూటీ !

**కార్యాలయంలోనే మద్యపానం, వాంతులు**
**హైదరాబాద్‌లో చర్చనీయాంశంగా మారిన అధికారి ప్రవర్తన**
**విషయం బయటికి రావడంతో అంతర్గత విచారణకు ఆదేశం...**

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వారిపై డ్రంకెన్ డ్రైవ్ కేసులు పెట్టి బుద్ధి చెప్పాల్సిన ఓ ట్రాఫిక్ డీసీపీ డ్రంకెన్ డ్యూటీ చేస్తున్నారు. అర్థం కాలేదా..? విధి నిర్వహణలో ఉన్నప్పుడే మద్యం తాగేస్తున్నారు. అది కూడా తన అధికారిక కార్యాలయంలోనే పెగ్గు మీద పెగ్గు కొట్టేస్తున్నారు. ఇలా పూటుగా మద్యం తాగి తన కార్యాలయంలోనే వాంతులు చేసుకోవడంతో హైదరాబాద్‌లోని అతి పెద్ద కమిషనరేట్‌లో ఉన్నతాధికారిగా ఉన్న సదరు ట్రాఫిక్ డీసీపీ బాగోతం బయటకు పొక్కింది. సదరు అధికారి వారం క్రితం తన కార్యాలయంలో మద్యం తాగి వాంతులు చేసుకోగా దానిని శుభ్రం చేసేందుకు కింది స్థాయి సిబ్బంది నానావస్థలు పడ్డారట. ఈ విషయం బయటకు రావడంతో తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. డీసీపీ స్థాయి అధికారి ఇలా ప్రవర్తించడం ఏంటని ? పోలీసు వర్గాలే విస్మయం వ్యక్తం చేస్తున్నాయి. సదరు డీసీపీ తీరుపై కొందరు బాహాటంగానే విమర్శలు గుప్పిస్తున్నారు. మరోపక్క విషయం సోషల్ మీడియాకు ఎక్కడంతో అప్రమత్తమైన అధికారులు సదరు ట్రాఫిక్ డీసీపీపై అంతర్గత విచారణకు ఆదేశించినట్టు తెలిసింది. శాఖాపరమైన చర్యలు తీసుకునేందుకు రంగం సిద్ధం చేసినట్టు సమాచారం. కాగా, సదరు డీసీపీ కార్యాలయంలోనే మద్యం సేవిస్తున్నాడని ఉన్నతాధికారులకు గతంలోని కొందరు మౌఖికంగా ఫిర్యాదులు చేసినట్టు సమాచారం..



## మిల్స్ కాలని పోలీస్ స్టేషన్ పరిధిలో లోతట్టు ప్రాంతాలను సందర్శించిన సీఐ రమేష్



**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

వర్ష ప్రభావం ఎక్కువగా ఉందని మిల్స్ కాలని పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్నటువంటి లోతట్టు ప్రాంతాలను ముందస్తుగానే సందర్శించిన మిల్స్ కాలాని సీఐ బొల్లం రమేష్. వర్షాలు ఎక్కువ ఉండటం వల్ల అందరూ జాగ్రత్తలు తీసుకోవాలని నగర ప్రజలకు పలు జాగ్రత్తలు చెప్పడం జరిగింది. లోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున కాలనీ వాసులందరికీ నీటి ప్రవాహం,ఎటువంటి పరిస్థితి వచ్చిన మమల్ని సంప్రదిస్తే వెంటనే సహాయ చర్యలు చేపడతాం అంటూ పలు కాలనీ ప్రజలకు భరోసా ఇచ్చినటువంటి మిల్స్ కాలాని సీఐ బొల్లం రమేష్. హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు.

## గుండెపోటుతో స్టీరింగ్‌పైనే కుప్పకూలిన డ్రైవర్

**అదుపు తప్పి ఆగిపోయిన బస్సు**

**చిత్తూరు,జూలై25(జై భీమ్ న్యూస్):**

ఆర్టిసి బస్సు డ్రైవర్ గుండెపోటు–తో స్టీరింగ్ పై కుప్పకూలి చనిపోయిన

సంఘటన అన్నమయ్య జిల్లాలో జరిగింది. బస్సు రోడ్డు పక్కకు వెళ్లి ఆగిపోయింది. దీంతో పెను ప్రమాదం తప్పింది. బస్సు కావలి నుంచి బెంగళూరు వెళ్తుండగా ఈ సంఘటన జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... డ్రైవర్ రసూల్ ఆర్‌టిసి సూపర్ లగ్జరీ బస్సుకు డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్నాడు. బస్సు కావలి నుంచి బెంగళూరు వెళ్తుండగా రాయచోటి ప్రాంతం మదనపల్లి సమీపంలోకి రాగానే రసూల్ కు గుండెపోటు–కు గురయ్యాడు. వెంటనే అతడు స్టీరింగ్‌పై కుప్పకూలడంతో బస్సు అదుపుతప్పి రోడ్డు పక్కన ఆగిపోయింది. ప్రయాణికులు అప్రమత్తమై అతడిని స్థానిక ఆస్పత్రికి తరలించారు. అప్పటికే అతడు మృతి చెందాడని పరీక్షించిన వైద్యులు పేర్కొన్నారు. రసూల్ మృతదేహాన్ని శవ పరీక్ష నిమిత్తం స్థానిక ఆస్పత్రికి తరలించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారరు. బస్సును రాయచొటి ఆర్‌టిసి డిపోకు తరలించామని సిఐ విశ్వనాథ రెడ్డి తెలిపారు.

## విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద పెట్రోల్ పోసుకొని రైతు ఆత్మహత్యాయత్నం



**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోయి నెల రోజులు అవుతున్నా.. విద్యుత్ అధికారులు పట్టించుకోవడంలేదని ఆవేదనలో ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన యువ రైతు. వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామంలో ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోయింది, కొత్త ట్రాన్స్‌ఫార్మర్ కోసం డీడీ తీసిన రైతు రమేష్ నాయక్.. పంటలు వేసే సమయం అయిపోతుందని, త్వరగా కొత్త ట్రాన్స్‌ఫార్మర్ అమర్చాలని ఎన్ని సార్లు కోరినా విద్యుత్ అధికారులు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేసిన రైతు. పంటలు వేసే సమయం అయిపోయిందని, ట్రాన్స్‌ఫార్మర్ లేక కరెంట్ లేక పంట వేయలేకపోయానని సబ్ స్టేషన్లో విద్యుత్ అధికారుల ముందే పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన రైతు రమేష్ నాయక్.

## సీపీని మర్యాదపూర్వకంగా కలసిన మట్టెవాడ ఇన్స్ స్పెక్టర్ కరుణాకర్

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

మట్టెవాడ ఇన్స్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన కరుణాకర్ శుక్రవారం వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ను మర్యాద పూర్వకంగా కలుసుకొని మొక్కను అందజేశారు.



# దొంగిలించిన వాహనాలతో హనుమకొండలో తిరిగితే పట్టుబడటం ఖాయం

**హనుమకొండ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ జి సీతారెడ్డి**

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**




వరంగల్ కమీషనర్ అఫ్ పోలీస్ సన్ ప్రీత్ సింగి ఐపీఎస్ ఆదేశాల మేరకు హనుమకొండ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి రోజు క్షుణ్ణంగా వాహనాలు తనిఖీ చేయడం వలన ఆంధ్రపదేశ్ రాష్ట్రంలో 2025 మార్చి నెలలో దొంగిలించబడిన ఏపీ 40డి 0158 పల్సర్ ఎన్ఎస్ 160 ద్విచక్రవాహనాన్ని సంబంధిత బాధితులకు అప్పగించిన హనుమకొండ ట్రాఫిక్ పోలీసులు. హనుమకొండ ట్రాఫిక్ పోలీసులు రోజువారీ చేసే వాహన తనిఖీలు క్షుణ్ణంగా చేయడం వలన గత మార్చి నెలలో కుంజావారిగూడెం గ్రామం, వరరామచంద్రాపురం మండలం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన పోడియం రాంబాబు 2023 జూలై నెలలో 2,20,000 రూపాయలకు కొనుగోలు చేసిన పల్సర్ ఎన్ఎస్ 160 వాహనాన్ని దొంగిలించి, అట్టి వాహనాన్ని మంచిర్యాల్ కి చెందిన అట్కూరి వేణు అనునతడు ఒలేక్స్ లో అమ్మకానికి పెట్టగా జూన్ 2025లో మంచిర్యాల్ కి చెందిన ప్రదీప్ అనునతడు 30,000 రూపాయలకు కొనుగోలుచేసినాడు. ఈ వాహనానికి నంబర్ ప్లేట్స్ తీసివేసి తిరుగుచుండగా నిన్న హనుమకొండ ట్రాఫిక్ పోలీస్ వారు వాహన తనిఖీ చేయుచుండగా ఈ వాహనం నడుపుతున్న వ్యక్తి పోలీస్ ని చూసి వెనుకకు మరలి పారిపోతుండగా అలెర్ట్ అయిన వీరన్న అనే కానిస్టేబుల్ చాకచక్యంగా పట్టుకోవటం జరిగింది. ఈ వాహనాన్ని తనిఖీ చేయగా చాసిస్ నంబర్ ను కొంతభాగం చెరిపేసి నంబర్ ప్లేట్స్ తీసివేసినట్లుగా గుర్తించడం జరిగింది. తరువాత పూర్తిగా వాహనం యొక్క పేపర్స్ అడుగగా అతని వద్ద ఎటువంటి పేపర్స్ లేవు. తరువాత పూర్తి సమాచారం రాబట్టి సంబధిత యజమానికి భద్రాచలం పోలీస్ వారికి సమాచారం ఇవ్వటం జరిగింది. ఇట్టి వాహనం దొంగిలించినట్లు గా భద్రాచలం పోలీస్ స్టేషన్ నందు క్రైమ్. నం. 80/2025 గా ఎఫ్ఐఆర్ జారీచేయబడినది. ఈ వాహనాన్ని ఈ రోజు భాదితునికి (యజమాని) భద్రాచలం పోలీస్ వారి సమక్షంలో అప్పగించడం జరిగింది. జనవరి 2025 నుండి ఇప్పటి వరకు 15 దొందిలించిన ద్విచక్రవాహనాలను హనుమకొండ ట్రాఫిక్ పోలీస్ వారు పట్టుకోవడం జరిగింది. ఇందులో 10 వాహనాలపై ఎఫ్ఐఆర్ లు చేయబడినవి, 5 వాహనాలపై ఎఫ్ఐఆర్ కాలేదు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ అధికారులు, సిబ్బంది హాజరవటం జరిగిందని హనుమకొండ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ జి సీత రెడ్డి తెలిపారు.

## ప్రజల్లో పోలీసుల పట్ల గౌరవ మర్యాదలను పెంపొందించాలి

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**



**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

ప్రజలకు నిజాయితీతో సేవలందిస్తే సమాజంలో పోలీసుల పట్ల గౌరవ మర్యాదలు పెరుగుతాయని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేశారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎస్సైలుగా పదోన్నతి పొందిన శివ కుమార్, వి. నర్సయ్య, వి. చంద్రమౌళి, ఆర్. ఎస్. శర్మ, సాంబయ్యలు శుక్రవారం వరంగల్ పోలీస్ కమిషనర్ను మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఈ సందర్భంగా కు పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా పదోన్నతి పొందిన అధికారుల భుజాలపై నక్షత్రాలను అలంకరించి అభినందనలు తెలియజేసారు. అనంతరం సీపీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు పోలీసుల పట్ల భరోసా నమ్మకాన్ని కలిగించడంతో పాటు, నిరుపేద ప్రజలకు పోలీస్ అధికారులు అండగా నిలవాలని ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ పదోన్నతి పొందిన ఎస్ఐలకు సూచించారు.

## అన్యువల్ మోడల్ డిగ్రీ పరీక్షలను త్వరగా నిర్వహించాలి

**పిడిఎస్యు హనుమకొండ జిల్లా కార్యవర్గం**




**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ ఎగ్జామినేషన్ కంట్రోలర్ రాజేందర్ గారిని కలిసి అన్యువల్ మోడల్ డిగ్రీ పరీక్షలను త్వరగా నిర్వహించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా హనంకొండ జిల్లా అధ్యక్షుడు రాచకొండ రంజిత్ కుమార్ మాట్లాడుతూ గత సంవత్సరం నిర్వహించిన అన్యువల్ మోడల్ పరీక్షలలో కొంతమంది విద్యార్థులు ఒకటి లేదా రెండు సబ్జెక్టుల తోటి ఆగి ఉన్నారని అలానే కొంతమంది విద్యార్థులు పరీక్షలు రాయలేకపోయారు కావున యూనివర్సిటీ ఇప్పుడు ఆ పరీక్షలను నిర్వహిస్తే విద్యార్థులకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని అలాగే రాబోయే ప్రభుత్వ నోటిఫికేషన్లు వారికి పోటీపడే అవకాశం కలుగుతుందని, కావున తక్షణ ఆ విద్యార్థులకు మళ్లీ పరీక్షలు నిర్వహించి వారికి పోటీ పరీక్షలలో అవకాశం కలిగేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు నాయకులు రాజు, రవి, అనుష తదితరులు పాల్గొన్నారు.

## పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగ నూతన పాఠ్య ప్రణాలిక అధ్యక్షులుగా డాక్టర్ సిహెచ్ శ్రీనివాస్

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కాకతీయ విశ్వవిద్యాలయంలోని ప్రభుత్వ పాలన, మానవ వనరుల నిర్వహణ విభాగం నూతన బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ గా విభాగం అధ్యాపకులు డా. చీకటి శ్రీను నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం ఉదయం కేయూ రిజిస్టార్ ప్రొఫెసర్.వి. రామచంద్రం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాలనా విభాగధిపతి, బోర్డు ఆఫ్ స్టడీస్ చైర్మన్ డా. ఆకుతోట శ్రీనివాసులు నుండి పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించిన కాకతీయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్. కే. ప్రతాపరెడ్డి, రిజిస్ట్రార్ వి. రామచంద్రం, విభాగం అధ్యాపకులకు ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విభాగం సీనియర్ ప్రొఫెసర్ పెద్దమళ్ళ శ్రీనివాసరావు, విభాగధిపతి డా. ఆకుతోట శ్రీనివాసులు, డా. చిర్ర రాజు, డా. గోపినాథ్, డా. శ్రీధర్ కుమార్ లొద్, డా. నాగన్న,డా. వెంకన్న, డా.బుర్రి ఉమశంకర్,డా. మోహన్,డా. పుల్లా శ్రీనివాస్, డా.బండి శ్రీనివాస్, డా. గడ్డం కృష్ణ, డా. సత్యనారాయణ, డా. బ్రహ్మయ్య,డా. ప్రవీణ్ కుమార్,డా. సత్యమ్మ,డా. దేవేంద్రచారి పోస్ట్ డాక్టరల్ పరిశోదకులు, విభాగం పరిశోదకులు విద్యార్థులు పాల్గొన్నారు.



## జిల్లా కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**



వర్షాకాలం దృష్ట్యా భారత వాతావరణ శాఖ సూచనలు మేరకు హనుమకొండ జిల్లాలో మోస్తరు నుండి భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజల సౌకర్యార్థం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ప్రజలకు 24 గంటల పాటు సేవలందించేందుకు కంట్రోల్ రూమ్ ను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. కంట్రోల్ రూమ్‌ను సంప్రదించేందుకు టోల్ ఫ్రీ నెంబర్ 1800 425 1115 అందుబాటులో ఉంటుందని కలెక్టర్ ప్రకటనలో వెల్లడించారు.

## గంజాయి తాగుతున్న వ్యక్తుల అరెస్ట్

**మడికొండ ఇన్స్పెక్టర్ పి కిషన్**

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ఓఆర్ఆర్ ఎలకుర్తి X రోడ్ వద్ద 6గురు వ్యక్తులు గంజాయి తాగుతున్నారనే సమాచారం రాగ మడికొండ ఎస్ఐ రాజ్ కుమార్ అతని సిబ్బందితో కలిసి దాడి చేయగా అక్కడ 6గురు వ్యక్తులు ఆకారపు వివేక్, మారపాక అఖిల్, పోలేపాక సందీప్, దాండుగుల రాజశేఖర్, రాజరపు శివకృష్ణ, కొలిపాక వికాస్ గంజాయి తాగుతూ పట్టుబడగా వారి వద్ద నుండి 200గ్రాముల గంజాయి 5 సెల్ ఫోన్లు మరియు ఒక బైక్ స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించాగా మడికొండ పోలీస్ ఇన్స్పెక్టర్ పి.కిషన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ కిషన్ మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం యువత చెడు దోవ పట్టకుండారాష్ట్ర ప్రభుత్వం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కలిసి మత్తు పదార్థ రహిత రాష్ట్రంగా చేయడం కోసం అహర్నిశలు కష్టపడుతున్నారు. అందువలన యువత గంజాయి ఇతర దురాలవాట్ల జోలికి పోకుండా ఆరోగ్యం కాపాడుకోవాలని సూచించారు. ఎవరైనా గంజాయికి సంబందించిన సమాచారం ఉంటే పోలీస్ వారికి తెలపాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలు గొప్యంగా ఉంచుతామని ఇన్స్పెక్టర్ పి. కిషన్ తెలిపారు.

## రెండవ సెమిస్టర్ పరిక్షల తీరును పరిశీలిస్తున్న వైస్ ఛాన్సలర్, ఇతర అధికారులు

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**





కాకతీయ విశ్వవిద్యాలయ పి.జి. రెండవ సెమిస్టర్ పరిక్షలు ప్రశాంతంగా ప్రారంభమైనట్టు, విశ్వవిద్యాలయ పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల ప్రకటించారు, శుక్రవారం విశ్వవిద్యాలయ కాంపస్ కాలేజీలోని కామర్స్, ఇంగ్లీష్, స్టాటిస్టిక్స్, పిజిక్స్ విభాగాలను కాంపస్ కాలేజీ ప్రిన్సిపాల్ ఆచార్య టి.మనోహర్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే. మమత, అదనపు పరిక్షల నియంత్రణ అధికారిణి డాక్టర్ బి.ఎస్.ఎల్. సౌజన్య వైస్ ఛాన్సలర్ వెంట ఉన్నారు, ఆచార్య పి.అమరావేణి, డాక్టర్ ఆర్. మేఘనరావు, డాక్టర్ జి. శ్రీనివాస్, ఆచార్య వెంకట్రామరెడ్డి, డాక్టర్ మంజుల, తదితరులు ఉన్నారు.

## ఇందిర సౌర గిరి జల వికాసం పథకానికి లబ్ధిదారులను త్వరగా ఎంపిక చేయాలి

**హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో జిల్లాలో ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం లబ్ధిదారుల ఎంపికపై అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం**

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**





**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

ఇందిర సౌర గిరి జలవికాసం పథకానికి అర్హులైన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత శాఖ అధికారులను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో ఇందిర సౌర గిరి జల వికాసం పథకం గురించి ఐటీడీఏ, వ్యవసాయ, ఉద్యాన, గిరిజన సంక్షేమ, డిఆర్డిఏ, అటవీ శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాకు సంబంధించి ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం నిర్దేశిత లక్ష్యం, లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ, పథకం ద్వారా లబ్ధిదారులకు చేకూరే ప్రయోజనాల గురించి సంబంధిత శాఖల అధికారులు వివరించారు. ప్రభుత్వం ఈ పథకం కింద హనుమకొండ జిల్లాకు 2025 26 సంవత్సరానికి గాను 64 మంది లబ్ధిదారులకు చెందిన 58 ఎకరాల పోడు భూములకు మంజూరు ఇచ్చినట్లు అధికారులు కలెక్టర్ కు వివరించారు. ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ పథకం ద్వారా పోడు పట్టాలు కలిగిన గిరిజనులకు 2.20 ఎకరాల భూమి కలిగిన గిరిజన రైతుకు రూ. ఆరు లక్షలతో బోరు, పంపుసెట్టు, 5 లేదా 7.5 హార్స్ పవర్ గల మోటారు, పైపులు, సోలార్ పలకలు ఉచితంగా ప్రభుత్వం మంజూరు చేస్తుందని అధికారులు తెలియజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ఇందిర సౌర గిరి జల వికాసం పథకానికి లబ్ధిదారులను మండల స్థాయి కమిటీలు ఎంపిక చేసి, కలెక్టర్ ఆధ్వర్యంలోని జిల్లా కమిటీకి ఎంపిక కోసం అందేవిధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఒక కుటుంబాన్ని ఒక యూనిట్ గా పరిగణిస్తారని పేర్కొన్నారు. నిబంధనల మేరకు లబ్ధిదారులకు ఉండాల్సిన 2.20 ఎకరాల భూమి కంటే తక్కువ ఉన్నట్లయితే చుట్టుపక్కల ఉన్న రైతులలో ఇద్దరూ లేదంటే ముగ్గురిని కలిపి ఒక యూనిట్ గా పరిగణిస్తారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఐటీడీఏ పీఓ చిత్రా మిశ్రా, హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, డిటిడిఓ ప్రేమ కళ, డిఆర్డిఓ మేన శ్రీను, ఇతర అధికారులు పాల్గొన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# పింగిళి ఆర్థిక సదస్సు రాష్ట్ర ఆర్థిక సమస్యలను తీర్చేదిగా ఉండాలి






**ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి**

**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి) హనుమకొండలో శుక్రవారం రోజున డిజిటల్ ఎకానమీ ద ఇంపాక్ట్ ఆఫ్ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ఆన్ గ్లోబల్ మార్కెట్స్ అనే అంశంపై ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రీసెర్చ్ (ఐసిఎస్ఎస్ఆర్) హైదరాబాద్ సహకారంతో, కళాశాల ఎకనామిక్స్ విభాగం నిర్వహిస్తున్న రెండు రోజుల జాతీయ సదస్సు ఈ రోజు ఘనంగా ప్రారంభమైంది. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి.చంద్రమౌళి అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వరంగల్,ఖమ్మం,నల్గొండ ఎం ఎల్ సీ పింగిళి శ్రీపాల్ రెడ్డి మాట్లడుతూ తెలంగాణాలోనే అత్యంత సమర్థవంతమైన మహిళా కళాశాలగా పింగళి కళాశాలకు గుర్తింపు పొందినదనీ, స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సహకారంతో ఈ కళాశాల మౌలిక వసతుల కల్పనకు,హాస్టల్ సౌకర్యాన్ని మరింత పెంపొందించుటకు, మహిళా యూనివర్సిటీగా గుర్తించ వాడటానికి తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని, ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్తానని అన్నారు. ఈ జాతీయ స్థాయి ఆర్థిక సదస్సు ఫలితాలు రాష్ట్ర ఆర్థిక సమస్యలను తీర్చే విధంగా ఉండాలని సూచించారు. గౌరవ అతిథి గా విచ్చేసిన కాకతీయ ప్రొఫెసర్,సోషల్ సైన్సెస్ డీన్ ప్రొఫెసర్ వి. సురేష్ లాల్ మాట్లాడుతూ నేటి సమకాలీన పరిస్థితుల్లో కృత్రిమ మేధా నిత్య జీవితంలో భాగంగా మారిందనీ ఆర్థిక రంగంలో పన్నెండు శాతం ఆర్థిక లావాదేవీలు డిజిటల్ ఎకానమీ ద్వారా జరుగుతున్నాయని అన్నారు. ఆత్మీయ అతిథిగా,ప్రధాన వక్తగా విచ్చేసిన యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ సిహెచ్ కృష్ణారెడ్డి కీలకోపన్యాసం చేస్తూ ప్రపంచ ఆర్థిక రంగంలో వస్తు మార్పిడి కాలక్రమంలో ద్రవ్య మార్పిడిగా, డిజిటల్ ఎకానమీగా రూపాంతరం చెంది నేడు వ్యవసాయం, ఆరోగ్యం, వ్యాపారం మొదలైన ప్రతీ రంగంలో డిజిటల్ ఆర్థిక లావాదేవీలు ముమ్మరంగా జరుగుతున్నాయని, ప్రపంచవ్యాప్తంగా కోవిడ్ సంధి దశ ఈ డిజిటల్ లావాదేవీలకు ఉత్ప్రేరకంగా పనిచేసిందని, ఈ- కామర్స్ దిగ్గజం అమెజాన్ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ సహాయంతో ముప్పై అయిదు శాతంకు పైగా డిజిటల్ లావాదేవీలను నిర్వహిస్తున్నారని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి మాట్లాడుతూ కృత్రిమ మేధ ప్రపంచ వ్యాప్తంగా విస్తృతంగా విస్తరించిందని, పరిశోధనరంగంలోని రీసెర్చ్ స్కాలర్లకు ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ సంబంధిత అంశాలు ఎంతో ప్రాధాన్యత కలిగి ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అతిథిగా విచ్చేసిన విశ్రాంత ప్రధానాచార్యులు మీనయ్య గ్లోబల్ మార్కెట్ లో డిజిటల్ ఎకానమీ ప్రాధాన్యతను వివరించారు. సెమినార్, కన్వీనర్ డా. పి.పద్మ జాతీయ సదస్సు యొక్క ఉద్దేశ్యాన్ని,లక్ష్యాలను, ప్రాధాన్యతను వివరించారు. ఈ జాతీయ సదస్సుకు 150 పరిశోధనా పత్రాలు వచ్చాయని, ఇది సమకాలీన పరిస్థితుల్లో డిజిటల్ ఎకానమీ పై ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రభావం ప్రాదాన్యతను సూచిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా అతిథులు జాతీయ సదస్సు నిర్వాహకులను అభినందించారు. ఈ సదస్సులో 150 పరిశోధక పత్ర వ్యాసాలతో కూడిన సావనేర్ ను, కన్వీనర్ డా. పి.పద్మ రచించిన ప్రత్యేక గ్రంథాన్ని ముఖ్య అతిథులుగా, ప్రిన్సిపాల్, నిర్వాహకుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. తదనంతరం అతిథులను పుష్పగుచ్ఛం,శాలువా, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. వివిధ కళాశాలల నుండి వచ్చిన ఉపన్యాసకులు, పరిశోధకులు, ఔత్సాహికులు టెక్నికల్ సెషన్లో తమ పరిశోధన పత్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సుహాసిని, ఐ క్యూ ఏ సీ కోఆర్డినేటర్ డా.సురేష్ బాబు,అకడమిక్ కో ఆర్డినేటర్ డా.ఎం.అరుణ, అధ్యాపకులు డా. సామ్యూల్ ప్రవీణ్,డా. కె. శ్రీనివాస్, డా. రామకృష్ణారెడ్డి, పిడి సుజాత, మధు, సారంగపాణి, యుగంధర్, బాలరాజు, లకన్ సింగ్, సువర్ణ, రాజేశ్వరి, శ్రీలత, ఉదయశ్రీ,ప్రశాంతి, రాజు, రాజిరెడ్డి, రాంరెడ్డి, రమేష్ కుమార్, మమత, సునీత కవిత, అరుణ, సుమలత, రత్నమాల, లక్ష్మీ కాంతం, వివిధ విభాగాల అధిపతులు, భోధన బోధనేతర సిబ్బంది,ఇతర కళాశాలల అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మామునూరు ఎయిర్ పోర్టుకి నిధులిచ్చినందుకు సీఎం రేవంతన్నకు ధన్యవాదాలు

**ఇది వరంగల్ ప్రాంత దిశను మార్చేసే ప్రాజెక్టు**

**రాష్ట్ర మంత్రి కొండా సురేఖ స్పష్టీకరణ**



**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

వరంగల్ ప్రాంత దిశదశను మార్చేసే మామునూరు ఎయిర్‌పోర్టు నిర్మాణ పనులకి అవసరమైన భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయగా... అందుకు కృషి చేసిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కకి, రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ధన్యవాదాలు తెలిపారు. రూ.205 కోట్ల నిధులు విడుదల చేస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేస్తున్న విషయం తెలిసిందే. మామునూరు విమానాశ్రయం నిర్మాణానికి భూములిస్తున్న రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఎకరానికి రూ.కోటి 20 లక్షలు ఇచ్చేందుకు నిర్ణయించినట్టు వివరించారు. అలాగే ప్లాట్లకు, ఇళ్లకు సైతం న్యాయమైన పరిహారం చెల్లించేందుకు ప్రతిపాదించారు. గత నెల రోజులుగా భూ సేకరణ ప్రక్రియను వేగవంతంగా ముందుకు తీసుకెళ్లడంలో తాము జిల్లా ఇంఛార్జీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, జిల్లాకి చెందిన ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు కృషి చేస్తున్నట్టు వివరించారు. కేరళలోని కొచ్చిన్ అంతర్జాతీయ విమానాశ్రయం మాదిరిగా మామునూరు ఉండాలని ప్రణాళికలు రచిస్తున్నట్టు వివరించారు. సుమారు 1,000 ఎకరాల్లో నిర్మించనున్నట్టు చెప్పారు. ఎయిర్ పోర్టు పూర్తయితే, మామునూరు విమానాశ్రయం ప్రారంభమైతే చుట్టుపక్కల ప్రాంతాలే కాకుండా సిద్దిపేట జిల్లా కేంద్రం నుంచి అక్కడికి వెళ్లే రహదారుల వెంట అభివృద్ధి జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనేక పరిశ్రమలు వస్తాయని, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని మంత్రి సురేఖ ధీమా వ్యక్తం చేశారు. జిల్లాలో కూడా పర్యాటకం అభివృద్ధి చెందుతుందన్నారు.

## ఉన్నత విద్యా మండలి ఆధ్వర్యంలో విశ్వ విద్యాలయాలలో ఫిజికల్ డైరెక్టర్స్‌ని నియమించాలి

**ముహమ్మద్ పాషా ఎన్.ఎస్.యు.ఐ ప్రెసిడెంట్ కేయూ విద్యార్థి డిమాండ్**



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

తెలంగాణ విశ్వావిద్యాలయాలలో ఉన్నత విద్యా మండలి ఆధ్వర్యంలో తెలంగాణలో ఉన్న అన్ని విశ్వ విద్యాలయాలలో ఫిజికల్ డైరెక్టర్స్‌ని నియమించాలని, కాకతీయ విశ్వవిద్యాలయం లో సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను రెగ్యులరైజ్ చేయాలని, కాకతీయ యూనివర్సిటీలో ఉన్న ఇంజనీరింగ్ కాలేజీల్లో హాస్టల్ సదుపాయం కలిపించాలని, కో-ఎడ్యుకేషన్ ఇంజనీరింగ్ కాలేజ్ కి బస్ సదుపాయం కల్పించాలని, యూనివర్సిటీ భూమి ఇప్పటివరకు కబ్జా కోరుల చేతిలో కబ్జాకు గురైంది కావున యూనివర్సిటీ భూమిని కాపాడాలి కోరడం జరిగింది. కాకతీయ యూనివర్సిటీ భూమి నీ పోలీస్ డిపార్ట్మెంట్ కి 3 ఎకరాలు కేటాచడం జరిగింది కానీ వాళ్ళు 15 ఎకరాల భూమిని కబ్జా చేయటం జరిగింది దానిలో శుభం ఫక్షన్ హాల్ కట్టుకోవడం జరిగింది ఆ స్థలం ని కూడా కాపాడాలని కోరుతున్నాం, పోలీస్ డిపార్ట్మెంట్ కబ్జాకి గురి అవుతున్న కాకతీయ యూనివర్సిటీ భూమిని భవిష్యత్తు భావితరాల కోసం మరియు కార్పొరేట్ సంస్థలకు అమ్ముడు పోయిన కెసిఆర్ కుటుంబానికి బుద్ధి చెప్పడానికి ఇదే వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ఉన్న కాకతీయ యూనివర్సిటీ పోలీస్ డిపార్ట్ కి కబ్జాగా మారీనా భూమిని 200 కోట్లతో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు అభివృద్ధి ని దృష్టిలో పెట్టుకొని అనుమతి ఇచ్చిన తెలంగాణ ముఖ్యమంత్రి ఎ రేవత్ రెడ్డి శుభాకాంక్షలు తెలుపుతూ ఇదే యూనివర్సిటీలో కబ్జాకి గురి అయిన భూమిలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ని నిర్మిచి భవిషత్ బావి తారకు ఉన్నతమైన విద్యా సౌకర్యాలు కల్పించాలని, దూరవిద్యలో విద్యని అభ్యసించడానికి వచ్చిన విద్యార్థులకు కావలసిన వసతులు కల్పించి మరియు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని, బుక్స్ ని సమయానికి అందించాలని డిమాండ్ చేస్తూ ఎస్డీఎల్సీకి పూర్య వైభవాన్ని తీసుకురావాలని, కాకతీయ యూనివర్సిటీలో పార్ట్ టైమ్ నోటిఫికేషన్ ఇచ్చి యూనివర్సిటీలో చదువుతున్న విద్యార్థులకు నయం చేయాలని డిమాండ్ చేస్తున్నామని ముహమ్మద్ పాషా (ఎన్.ఎస్.యు.ఐ ప్రెసిడెంట్ కేయూ) డిపార్ట్మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ పరిశోధక విద్యార్థి డిమాండ్ చేశారు.

## పోగొట్టుకున్న సెల్ ఫోన్ లను బాధితులకు అప్పగించిన హాసన్ పర్తి పోలీసులు

**ప్రతిభ కనబరిచిన సిబ్బందిని అభినందించిన ఇన్స్పెక్టర్ చేరాలు**

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ హాసన్ పర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో ఇన్స్పెక్టర్ వి. చేరాలు పర్యవేక్షణలో ఎస్ఐలు దేవేందర్, గోవర్ధాన్ ల ఆధ్వర్యంలో ఐడి పార్టీ కానిస్టేబుల్ వి. క్రాంతి కుమార్, సిఈఐఆర్ ఆపరేటర్ ఎం. సోమన్న సిఈఐఆర్ (సెంట్రల్ ఈక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్) ద్వార తేట్టే పవన్ కళ్యాణ్, కొమ్ముల అంజి, ఆకునూరి రాజుల మొబైల్ ఫోన్లు ట్రేస్ చేసి వారికి అప్పగించడం జరిగింది.





## వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఇన్ఫోసిస్ ప్రతినిధులు



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

హైదరాబాద్ లోని ప్రముఖ సాఫ్ట్ వేర్ కంపెనీ ఇన్ఫోసిస్ సంస్థ కార్పొరేట్ సామజిక బాధ్యతలో భాగంగా పూర్వపు ఇంచార్జ్ వైస్ ఛాన్సలర్ కరుణ వాకాటి, ఐ.ఎ.ఎస్, ప్రవాస భారతీయుడు, యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్సు కాలేజీ పూర్వపు విద్యార్థి రవి పులి సహకారంతో, విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి, మాజీ రిజిస్ట్రార్ ఆచార్య పి. మల్లారెడ్డి, ప్రస్తుత రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం నిరంతర అన్వేషణతో విడుతల వారిగా కంప్యూటర్ లు అందినట్టు విశ్వవిద్యాలయ నెట్ వర్కింగ్ సెంటర్ సంచాలకులు డాక్టర్ డి. రమేష్ తెలిపారు, శుక్రవారం ఇన్ఫోసిస్ సంస్థ బాధ్యులు వంశీ ముత్యపు అద్వర్యంలో, సుమంత్ వల్లాల, ఆదిత్య, శశికాంత్, కంప్యూటర్ సైన్సు, వ్యాయమ కళాశాల, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగం, ఇంజనీరింగ్ కాలేజీ (కో - ఎడ్యుకేషన్) వివిధ విభాగాలకు కేటాయించిన కంప్యూటర్ లను పరిశీలించారు, వాటి పని తీరును సంబందిత అధికారులను అడిగి తెలుసుకున్నారు, మొత్తం 300 కంప్యూటర్ లను అందించటాని ఇన్ఫోసిస్ అనుమతి ఉంది, ఇప్పటి వరకు 120 కంప్యూటర్ లు అందినట్టు, తుది విడుత 180 తో పూర్తిగా అందుతాయని డాక్టర్ రమేష్ తెలిపారు. శుక్రవారం ప్రతినిధులు వెంట కంప్యూటర్ సైన్సు విభాగాదిపతి డాక్టర్ బి. రమ ఉన్నారు, భవిష్యత్ లో ఇన్ఫోసిస్ సంస్థ తో అవగాహనా ఒప్పందం కుదుర్చుకోవటానికి విశ్వవిద్యాలయం సుముఖంగా ఉంది అని, దీనికి సంబందించిన విధి విధానాలు ప్రారంభం చేస్తునట్టు కుడా ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి తెలిపారు, ఇందుకు సంబందించిన వివరాలను డాక్టర్ రమేష్, డాక్టర్ రమ ల పై స్టడీ చేయాలి అన్నారు. ఇంతవరకు ముందుగా ప్రకటించిన 300 సిస్టమ్స్ కాకుండా మరియొక 100 సిస్టమ్స్ ఇతర సంస్థల తో అందిస్తామని వంశీ ముత్యపు ఆశాభావం వ్యక్తం చేసారు.



## కేయూలో కాంబైండ్ అన్యువల్ ట్రైనింగ్ క్యాంపు ప్రారంభం



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కాకతీయ విశ్వవిద్యాలయంలో ఎన్సీసీ 10 రోజుల కాంబైండ్ అన్యువల్ ట్రైనింగ్ క్యాంపు ప్రారంభం - కాకతీయ విశ్వవిద్యాలయం ప్రాంగణంలో, 10వ తెలంగాణ బెటాలియన్ ఎన్సీసీ ఆధ్వర్యంలో వరంగల్ గ్రూప్ నిర్వహిస్తున్న 10 రోజుల కాంబైండ్ అన్యువల్ ట్రైనింగ్ క్యాంపు జరుగుతోంది. క్యాంప్ కమాండెంట్ కల్నల్ ఎస్.ఎస్. రామదురై ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ క్యాంప్ ముఖ్య ఉద్దేశ్యం %-% 2026 జనవరి 26న ఢిల్లీలో జరగనున్న గణతంత్ర దినోత్సవ పరేడ్‌లో పాల్గొనే ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల ఎన్సీసీ క్యాడెట్స్‌ను ఎంపిక చేయడం. గత సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా వరంగల్ గ్రూప్ నుండి అత్యుత్తమ ప్రతిభ కనబరిచే క్యాడెట్స్ ఎంపిక చేయబడతారని కల్నల్ రామదురై తెలిపారు. ఈ శిక్షణా క్యాంపులో డ్రిల్, ఫ్లాగ్ ఏరియా, కల్చరల్ ప్రదర్శనలు, బెస్ట్ క్యాడెట్ ఎంపిక వంటి విభాగాల్లో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించబడతాయి. మొత్తం 750 మంది క్యాడెట్స్ ఈ క్యాంపులో పాల్గొంటున్నారు. వీరిలో వరంగల్ గ్రూప్ నుంచి మాత్రమే 600 మంది ఉన్నారు. ఈ క్యాంపులో 11వ ఖమ్మం బెటాలియన్, 8వ గర్ల్స్ బెటాలియన్, 4వ ఎయిర్‌ఫోర్స్ బెటాలియన్, వన్ టెక్నికల్ సిటిఆర్ బెటాలియన్ పాల్గొంటున్నాయి. ఎయిర్‌ఫోర్స్ క్యాంపు నుండి 150 మంది క్యాడెట్స్ కూడా ఇందులో భాగమవుతున్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో దేశభక్తి, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందించడం లక్ష్యం. దేశ సేవ కోసం యువత ముందుకు రావాలి, భారత ఆర్మీ ప్రపంచంలో అత్యంత శక్తివంతమైన బలగాలలో ఒకటిగా ఎదుగుతోంది అని కల్నల్ రామదురైఅన్నారు. ఆపరేషన్ సింధూర్ యొక్క ప్రాధాన్యతను తెలిపే షార్ట్ ఫిల్మ్‌ను సెనెట్ హాల్‌లో ప్రదర్శించారు. ఇందులో భారత ఆర్మీ శక్తిని వివరించే వీడియోను, పవర్ పాయింట్ ప్రెజెంటేషన్‌ను అడ్మినిస్ట్రేటివ్ అధికారి ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో లెఫ్టినెంట్ కల్నల్ రవి సునారే, కెప్టెన్ డాక్టర్ పి. సతీష్, కెప్టెన్ డాక్టర్ ఎం. సదానందం, సీనియర్ జెసిఓ సౌరస్య, ట్రైనింగ్ విభాగం ఇన్చార్జి కదం, లెఫ్టినెంట్ గణేష్, రాధాకృష్ణ, రాజమాణిక్యం, జీవన్, జిసిఐలు, ఆఫీస్ సూపరింటెండెంట్ అరుణ, కుమారస్వామి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# ఆగస్టు 31న కాకతీయ కళావైభవం

# మాల్దీవులకు భారత్ అండ

**రూ.4850 కోట్ల ఆర్థిక సాయం కొనసాగిస్తాం**

**ప్రధాని మోడీ వెల్లడి**



**న్యూఢిల్లీ,జూలై25(జై భీమ్ న్యూస్):**

భారత్‌కు మాల్దీవులు అత్యంత విశ్వసనీయ దేశమని ప్రధాని మోదీ పేర్కొన్నారు. మన పొరుగు దేశంగా ఆ దేశానికి ప్రముఖ స్థానం ఉందని, ఆ దేశాన్ఇన అన్ని విధాలుగా ఆదుకుంటామని ప్రకటించారు. లైన్ ఆఫ్ క్రెడిట్ కింద రూ.4850 కోట్ల ఆర్థిక సాయం కొనసాగిస్తామన్నారు. ఆ దేశ అధ్యక్షుడు మహ్మద్ ముయిజ్జుతో భేటీ- అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. వాణిజ్య, రక్షణ మౌలిక వసతులు తదితర రంగాల్లో పరస్పర సహకారానికి ఇరు దేశాలు అంగీకరించాయని చెప్పారు. భారత్-మాల్దీవుల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి సంబంధించి చర్చలు ప్రారంభమైనట్లు- ప్రధాని మోదీ పేర్కొన్నారు. ద్వైపాక్షిక పెట్టు-బడుల ఒప్పందం ఖరారుకు ఇరు దేశాలు కృషి చేయనున్నాయని చెప్పారు. భారత్ అనుసరించే 'పొరుగుకే తొలి ప్రాధాన్యం', 'మహాసాగర్' విధానాల్లో మాల్దీవులకు ముఖ్యమైన స్థానం ఉందన్నారు. రక్షణ సామర్థ్యాలను బలోపేతం చేసుకునేందుకు ద్వీప దేశానికి భారత్ ఎప్పుడూ మద్దతిస్తుందని స్పష్టం చేశారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా శుక్రవారం ఉదయం మాల్దీవులకు వెళ్లిన ప్రధాని మోదీకి అధ్యక్షుడు మహ్మద్ ముయిజ్జు సహా కీలక మంత్రులు వెలెనా ఎయిర్‌పోర్టులో స్వాగతం పలికారు. అనంతరం అక్కడి సైనికుల నుంచి ప్రధాని మోదీ గౌరవ వందనం స్వీకరించారు. ఇరుదేశాల మంత్రుల స్థాయిలో చర్చలతోపాటు- మోదీ, మొయిజ్జుల మధ్య భేటీలు జరిగాయి. ఈ సందర్భంగా పలు ద్వైపాక్షిక అంశాలపై కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు- తెలిసింది.

## ఆన్‌లైన్లోనే శ్రీవారి దివ్యానుగ్రహ టిక్కెట్లు

**శ్రీవారి దర్శనం కోసం డబ్బులు వసూలు చేసిన ముఠా పట్టివేత**

**తిరుమల,జూలై25(జై భీమ్ న్యూస్) :**

శ్రీవారి భక్తులకు తిరుమల తిరుపతి దేవస్థానం కీలక సూచన చేసింది. తిరుపతి అలిపిరిలోని సప్త గో ప్రదక్షిణ మందిరంలో ప్రతీరోజు నిర్వహించే శ్రీ శ్రీనివాస దివ్యానుగ్రహం టికెట్లను ఇకపై ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేస్తామని టీటీడీ స్పష్టం చేసింది. ఇది ఆగస్టు 1వ తేదీ నుంచి అమల్లోకి వస్తుందని తెలిపింది. ప్రతి రోజు 200 టికెట్లు- మాత్రమే ఆన్‌లైన్‌లో జారీ చేయాలని నిర్ణయించినట్లు- వివరించింది. ఈ విషయాన్ని శ్రీవారి భక్తులు గమనించాలని సూచించింది. ఈ టికెట్ల ద్వారా రూ.1600/చెల్లించి గృహస్తులు (ఇద్దరు) విశేష హోమంలో పాల్గొనవచ్చని పేర్కొంది. హోమంలో పాల్గొన్న గృహస్తులకు రూ.300/ప్రత్యేక ప్రవేశ దర్శనం కల్పిస్తారని తెలిపింది. అయితే గతంలో ప్రతీ రోజు భక్తులకు కరెంటు- బుకింగ్ ద్వారా 50 టికెట్లు-, ఆన్‌లైన్‌లో 150 టికెట్లు- జారీ చేసే వారు. ఇదిలావుంటే తిరుమలలో శ్రీవారి సర్వదర్శనం సులభంగా చేయిస్తామంటూ కొందరు దళారులు ముఠాగా ఏర్పడ్డారు. ఆ ముఠా గుట్టు-ను టీటీడీ విజిలెన్స్ అధికారులు రట్టు చేశారు. శ్రీవారి దర్శనం కోసం క్యూలైన్‌లో నిలబడకుండా నేరుగా స్వామివారి ఉచిత దర్శనం ఏర్పాటు-చేయిస్తామంటూ ఈ రు ముఠా.. దాదాపు 25 మంది భక్తుల నుంచి ఒక్కొక్క భక్తుడి నుంచి రూ.1500 వసూల్ చేసింది. అనంతరం భద్రతా సిబ్బందితో ఈ ముఠా కుమ్మక్కై, వారికి స్వామివారి దర్శనం చేయించినట్లు- విజిలెన్స్ విభాగం గుర్తించింది. ఈ ముఠా సభ్యులతోపాటు- భద్రతా సిబ్బందిని అదుపులోకి తీసుకున్న టీటీడీ విజిలెన్స్ విభాగం దర్యాప్తు చేస్తోంది.

## తెలంగాణ కుల గణనతో హామీని నిలబెట్టుకున్న కాంగరెస్

**బిసిరిజర్వేషన్లను నీరుగార్చే కుట్రలో బిజెపి**

**కాంగ్రెస్ ఢిల్లీ సమావేశలల్లో అన్ని అంశాలు చర్చించాలం**

**మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి**

**న్యూఢిల్లీ,జూలై25(జై భీమ్ న్యూస్):**

ఢిల్లీలో అఖిల భారత నాయకత్వంతో కీలక సమావేశాలు జరిగాయని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. నిన్న ఖర్గే నివాసంలో తెలంగాణలో కులగణన, బీసీ రిజర్వేషన్లపై చర్చ జరిగింది.. భారత్ జోడో యాత్రలో అసమానతలు గమనించి కులగణన చేస్తామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు.. కేంద్రంలో అధికారంలోకి రాకపోయినా.. తెలంగాణలో ప్రభుత్వాన్ని ఏర్పాటు- చేసిన కాంగ్రెస్ కుల గణన చేసింది అన్నారు. 56 ప్రశ్నలతో.. 150 ఇండ్లను ఒక బ్లాక్ గా చేసి, శాస్త్రీయ బద్ధంగా కులగణన చేశాం.. సర్వేలో మూడున్నర కోట్ల ప్రజలు స్వచ్ఛందంగా తమ సమాచారం ఇచ్చారు.. బీసీ రిజర్వేషన్ల కోసం అసెంబ్లీలో ఆమోదించిన బిల్లును గవర్నర్ కు పంపించాం.. రాష్ట్రపతి వద్ద పెండింగ్ లో ఉంది.. దేశవ్యాప్తంగా కులగణన చేయాలని కాంగ్రెస్ ఆలోచిస్తుంది.. రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేలతో పాటు- కాంగ్రెస్ పార్టీ ఎంపీలకు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చాం.. తెలంగాణ భవిష్యత్ నిర్మాణానికి అద్భుతమైన సర్వేను సిద్ధం చేశారనీ అగ్రనాయకులు చెప్పారని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఇక, బీజేపీ అభ్యంతరాలు చెప్పాలనుకుంటే అసెంబ్లీలోనే లెవనెత్తాల్సింది.. ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చ జరుగుతుంటే బీజేపీ నేతలు భయపడుతున్నారని మంత్రి పొన్నం ఎద్దేవా చేశారు. కిషన్ రెడ్డి జాగ్రత్త.. ప్రతిపక్ష నాయకుడిగా బీజేపీ బీసీకి అవకాశం ఇవ్వలేదు.. బండి సంజయ్ ను తొలగించి.. కిషన్ రెడ్డి ప్రెసిడెంట్ అయ్యారు.. తెలంగాణలో కమలం పార్టీ గెలిచే అవకాశం లేదు.. బీఆర్ఎస్ తో కుమ్మక్కై రాష్ట్రంలో ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు.. ముస్లింల రిజర్వేషన్లు గురించి బీజేపీ మాట్లాడుతుంది.. ముందు మీరు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లోముస్లీం రిజర్వేషన్లు తొలగించండి అని సవాల్ విసిరారు. బీజేపీ బీసీ రిజర్వేషన్లను నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికలు ప్రారంభమయ్యే రిజర్వేషన్లు.. చట్ట సభల వరకు పోతాయన్నారు. బీజేపీ బీసీలకు వ్యతిరేకం.. వారిపై తిరుగుబాటు- తప్పదు.. తెలంగాణలో బీజేపీ బ్రతకడానికి ఎంఐఎం జపం చేస్తుంది.. ఎంఐఎం, బీజేపీ జపం చేస్తుందని పొన్న ప్రభాకర్ విమర్శించారు.






**తెలంగాణ జానపద నృత్యానికి ప్రపంచ స్థాయి గుర్తింపు తెచ్చిన విశ్వ కళావిరాట్ డా. శాంతి కృష్ణ ఆచార్య**

**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

వరంగల్ జిల్లాలోని బతుకమ్మ తల్లి జన్మస్థలమైన చౌటపల్లి గ్రామంలో 1985 సం.లో శ్రీ శాంతి క్రిష్ణ సేవా సమితి స్థాపించ బడింది ఆనాటి నుండి నేటి వరకు మనదేశంలోని అనేక రాష్ట్రాలతో పాటు ప్రపంచవ్యాప్తంగా అమెరికా, కెనడా, బ్రిటన్, ఆస్ట్రేలియా, సౌత్ ఆఫ్రికా, జర్మనీ, ఫ్రాన్స్, సింగపూర్ లాంటి 54 దేశాలలో మన సంస్కృతీ, సాంప్రదాయాలపై సాంస్కృతిక ప్రదర్శణలను ప్రపంచంలోనే అత్యధికముగా అంతర్జాతీయ స్థాయి కళా మహోత్సవాలను (1,111) నిర్వహించి మన తెలుగు వారి నిండైన సంస్కృతినీ, భరత జాతి కీర్తిని విశ్వవ్యాప్తంగావిస్తూ. మన తెలంగాణ రాష్ట్ర జానపద చరిత్రకు ప్రత్యేక వన్నెతో అంతర్జాతీయ స్థాయి గుర్తింపు తెచ్చిన శ్రీ శాంతి కృష్ణ సేవా సమితి నేడు కాకతీయ కళావైభవం పేర ప్రపంచవ్యాప్తంగా కళా రంగంలో విశిష్ట సేవలు అందించిన తెలుగువారిని గుర్తించి వారు రెట్టింపు ఉత్సాహంతో కళా సేవలు అందించాలని వారికి విశిష్ట పురస్కారాలను అందించాలన్న లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ వారి సౌజన్యంతో ఈ మహోత్సవాలను హనుమకొండలోని కాళోజీ కళాక్షేత్రంలో ఆగస్టు 31న నిర్వహిస్తున్నట్లు సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు విశ్వ కళావిరాట్ డా. శాంతి కృష్ణ ఆచార్య తెలియజేశారు. కాగా ఈ మహోత్సవాల పోస్టర్లు తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డా. మామిడి హరికృష్ణ, తెలంగాణ రాష్ట్ర తొలి శాసనసభాపతి, శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి, సాహిత్య అకాడమీ కార్యదర్శి డా. బాలా చారి, తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల సంఘ గౌరవఅధ్యక్షులు ఎ పద్మాచారిలచే శుక్రవారం రవీంద్రభారతిలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిరికొండ మధుసూధన చారి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రతీక, ఆరాధ్య దైవం బతుకమ్మ తల్లి ఆవిర్భావ వాస్తవ చరిత్రను సేకరించి "బతుకమ్మ తల్లి గ్రంధాన్ని" రచించడంతో పాటు ప్రపంచంలోని అనేక దేశాల చారిత్రక ప్రదేశాలలో కళా మహోత్సవాలను నిర్వహించి తెలంగాణ రాష్ట్ర పక్షాన భారతీయ కళావైభవానికి ప్రపంచ స్థాయి గుర్తింపులతో మరింత శోభను చేకూర్చడంతోపాటు సంస్థ స్థాపించిన నాటి నుండి నేటి వరకు మన రాష్ట్రంలోని, దేశంలోని తెలుగు వారితోపాటు ప్రపంచవ్యాప్తంగా 1 లక్షకు పైగా వివిధ రంగాల్లో విశిష్ట సేవా దృక్పధులను గుర్తించి ఆయా రంగాలలో వారికి మరింత ప్రోత్సాహాన్ని అందించడం కోసం అంతర్జాతీయ వేదికలపై ఘనంగా సన్మాన సత్కారాలను అందిస్తూ... 2 లక్షలకు పైగా కళాకారులకు కళా రంగంలో మెలకువలను నేర్పి వారిని వేదికలపై కళా ప్రదర్శనలు ప్రదర్శించుటకు ప్రోత్సహించడం డా. శాంతి కృష్ణ ఆచార్య కే సాధ్యమైందని అన్నారు. తెలుగు తేజంతో విశ్వశాంతిని కాంక్షిస్తూ.. భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలను విశ్వవ్యాప్తం గావిస్తూ... తెలుగు జానపద చరిత్రలోనే మొట్ట మొదటి సారిగా ప్రపంచ ప్రఖ్యాత గిన్నిస్ వరల్డ్ రికార్డును బతుకమ్మ తల్లి మహా బృంద నృత్యం ద్వారా సాధించి తెలంగాణ రాష్ట్ర జానపద చరిత్రకు ప్రత్యేక వన్నెతో అంతర్జాతీయ స్థాయి గుర్తింపు సాధించడం రాష్ట్రానికి ఎంతో గర్వంగా ఉందన్నారు తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డా. మామిడి హరికృష్ణ, రేపు హనుమకొండలోని కాళోజీ కళాక్షేత్రంలో జరగబోయే కాకతీయ కళావైభవానికి కళాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రపంచవ్యాప్తంగా వివిధ కళా రంగాలలో విశిష్ట ప్రతిభ కనబరిచిన 108 మంది తెలుగు కళాకారులకు గౌరవ పురస్కారాలతో ఘనంగా సన్మానించనున్నామని డా. శాంతి కృష్ణ ఆచార్య తెలియజేశారు.

# దేశంలో మొట్టమొదటిగా తెలంగాణలో కులగణన సర్వే

**సీఎం రేవంత్‌రెడ్డిది సాహసోపేతమైన చర్య**

**కుల గణన సర్వే దేశానికి ఆదర్శం**

**పార్లమెంటులో కుల గణనపై బిల్లుకు పోరాటం**

**రాహుల్ గాంధీ**

**ఢిల్లీలో బీసీ కులగణన ప్రెసెంటేషన్ లో పాల్గొన్న సిద్దిపేట నియోజిక ఇంచార్జి పూజలు హరికృష్ణ**

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

దేశంలో మొట్టమొదటిగా తెలంగాణలో తెలంగాణ రాష్ట్రం కులగణనను విజయవంతంగా నిర్వహించి దేశానికే దిశానిర్దేశం చేసిందని కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ అన్నారు. కులగణన చేపట్టిన సీఎం రేవంత్ రెడ్డిది నిజంగా సాహసోపేతమైన చర్య అని అభినందించారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వే, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లులపై పార్టీ పెద్దలతో చర్చించారు. అనంతరం సాయంత్రం ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో ఢిల్లీలో కులగణన సర్వే, బీసీ బిల్లులపై కాంగ్రెస్ ఎంపీలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. శుక్రవారం జరిగిన తల్కతోరా స్టేడియంలో ఓబీసీ భాగిదారి న్యాయ సమ్మేళనంలో ముఖ్య అతిథులుగా ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గారితో పాల్గొన సిద్దిపేట నియోజక వర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, పాల్గొన్నారు. రాహుల్ గాంధీ మాట్లాడుతూ జాతీయస్థాయిలో ఓబీసీ నాయకుల 42 శాతం ఇతర రాష్ట్రం ప్రజల్లోకి తీసుకెళ్లాలని రాష్ట్ర నాయకులకు దిశ నిర్దేశం చేశారు. తెలంగాణలో కులగనన సర్వే ఏవిధంగా చేపట్టిందో అదే విధంగా అన్ని రాష్ట్రాలలో కూడా సర్వే చేపట్టాలని సూచించారు. ఓబిసి నాయకులకు అండగా ఉంటానని పార్లమెంటులో నరేంద్ర మోడీ మెడలు వంచైన బిల్లును ప్రవేశపెడతామని భరోసా ఇచ్చారు. వెనుకబడిన వర్గాలు, ఎస్సీలు, మైనారిటీల మధ్య ఐక్యతకు పిలుపునిచ్చారు. తెలంగాణలో కుల గణనను ప్రోత్సహించిన లోక్ సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీని ప్రత్యేకంగా ప్రశంసించారు. కులగణన అంశాన్ని తెలంగాణలో రేవంత్ రెడ్డి పాలన ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుందని అభినందించారు. అనంతరం తెలంగాణ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ బృందం ఆధ్వర్యంలో ఏఐసీసీ జాతీయ నాయకులు రాజ్ కుమార్ పటేల్ ను సిద్ధిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పూజల హరికృష్ణ శాలువాతో సన్మానం చేశారు. ఈ బృదం లో జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీ సురేష్ షెట్కర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మెదక్ జిల్లా డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.



# అటవీ అధికారి ఇంట్లో నోట్ల కట్టలు

**విజిలెన్స్ సోదాల్లో బంగారం, నగదు పట్టివేత**

**భువనేశ్వర్,జూలై25(జై భీమ్ న్యూస్):**

ఒడిశాలో మరో బారీ అవినీతి చేప పట్టుబడింది. శుక్రవారం ఉదయం రామచంద్ర నేపక్ అనే అటవీశాఖ అధికారి ఇంట్లో విజిలెన్స్ అధికారులు సోదాలు నిర్వహించి భారీగా నగదుతోపాటు- బంగారం స్వాధీనం చేసుకున్నారు. ఇప్పటి వరకు 16 బంగారు నాణేలు , రూ.1.44 కోట్ల నగదు గుర్తించినట్లు వెల్లడించారు. సోదాలు ఇంకా కొనసాగుతున్నాయి. రామచంద్ర గతంలో జైపుర్ ఫారెస్ట్ రేంజ్ అధికారిగా విధులు నిర్వర్తించే వారు. ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారన్న ఆరోపణల నేపథ్యంలో.. ఒడిశా, జైపుర్‌లో ఆరు చోట్ల ఏక కాలంలో విజిలెన్స్ అధికారులు సోదాలు నిర్వహించారు. జైపుర్‌లో అతడు నివాసం ఉన్న అపార్ట్‌మెంట్‌లో గుట్టలు గుట్టలుగా నగదు బయటపడుతుండటంతో.. లెక్కించేందుకు ప్రత్యేకంగా కరెన్సీ కౌంటింగ్ మెషీన్‌ను తీసుకెళ్లాల్సి వచ్చింది. ఆయన నివాసంతోపాటు-, ఆయన పని చేసిన కార్యాలయం, అత్తవారిల్లు, భువనేశ్వర్‌లోని ఆయన సోదరుడి ఇంట్లోనూ సోదాలు ఇంకా కొనసాగుతున్నట్లు- అధికారులు వెల్లడించారు. నాలుగు రోజుల క్రితం డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్‌గా పని చేస్తున్న నిత్యానంద నాయక్ అనే అధికారి ఇంట్లో విజిలెన్స్ అధికారులు సోదాలు నిర్వహించగా.. 115 ప్లాట్లు- ఉన్నట్లు-తేలిన సంగతి తెలిసిందే. నాయక్ పేరుతో 53 ప్లాట్లు-, ఆయన భార్య పేరుపై 42, ఇద్దరు కుమారులపై 16, కుమార్తె పేరు మీద మరో నాలుగు ప్లాట్లు-రిజిస్టర్ అయినట్లు- గుర్తించారు. తాజాగా ఒడిశాకు చెందిన మరో అధికారి ఇంట్లో ఇంత భారీ మొత్తంలో డబ్బు, బంగారం బయటపడటం మరోసారి చర్చనీయాంశమైంది.

## హుస్సేన్ సాగర్‌లో పూర్తిస్థాయి నీటిమట్టం

**హైదరాబాద్,జూలై25(జై భీమ్ న్యూస్):**

ఎగువ ప్రాంతాలనుంచి వస్తున్న వరద ప్రవాహంతో హుస్సేన్ సాగర్ నిండుకుండలా మారింది. బంజారా, కూకట్ పల్లి, బుల్కాపూర్ నాలాలనుంచి హుస్సేన్ సాగర్ కు భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. దీంతో హుస్సేన్ సాగర్ నీటి మట్టం ఫుల్ ట్యాంక్ లెవెల్ కు చేరింది. హుస్సేన్ సాగర్ పూర్తి స్థాయి నీటిమట్టం 513.41 మీట్లరు కాగా.. ప్రస్తుతం నీటిమట్టం 513.19 మీటర్లకు చేరింది. ఎ÷ుర పరిధి దాటకుండా వాటర లెవెల్ ను మెయింటెన్ చేస్తున్నారు అధికారులు. తూముల ద్వారా మిగతా నీటిని మూసిలోకి విడుదల చేస్తున్నారు. హుస్సేన్ సాగర్ కు ఎగువనుంచి 400 క్యూసెక్కుల ఇన్ ఎ÷-లో వస్తుండగా..776 క్యూసెక్కుల నీటి ని ఔట్ ఎ÷-లో ద్వారా దిగువకు విడుదల చేస్తున్నారు. ఈ వరదనీరు అశోక్ నగర్, దోమలగూడ, అంబర్ పేట్ గోల్నాక ద్వారా వెళ్లి మూసీ లో వరద నీరు కలుస్తుంది.

## ప్రైవేట్ కాలేజీల్లో ఫీజుల నియంత్రణకు రెగ్యులరీ కమిషన్

**హైదరాబాద్,జూలై25(జై భీమ్ న్యూస్):**

రాష్ట్రంలోని ప్రైవేట్ కాలేజీల్లో ఫీజుల నియంత్రణకు తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రైవేట్ కాలేజీల్లో ఫీజుల నియంత్రణ కోసం రెగ్యులరేషన్ కమిటీ- ఏర్పాటు- చేసింది. ఈ మేరకు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. మొత్తం 9 మందితో ఏర్పా-టైన ఈ రెగ్యులరేషన్ కమిటీ- చైర్మన్‌గా ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకృష్ణారెడ్డి నియమితులయ్యారు. 2025 నుంచి 28 మధ్య పారామీటర్స్ పరిగణలోకి తీసుకుని రిపోర్ట్ ఇవ్వాలని కమిటీ-ని ఆదేశించింది ప్రభుత్వం. ఈ కమిటీ- అధికారులు, ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలతో చర్చించి ఫీజుల నియంత్రణకు ప్రభుత్వానికి నివేదిక సమర్పించనుంది. ఈ కమిటీ- సిఫారసుల ఆధారంగా ప్రైవేట్ కాలేజీల్లో ఫీజుల నియంత్రణపై తెలంగాణ సర్కార్ నిర్ణయం తీసుకోనుంది.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem




# విశ్వంభర షూటింగ్ బిజీలో చిరంజీవి

అగ్ర కథానాయకుడు మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'విశ్వంభర' సినిమా షూటింగ్ శరవేగంగా పూర్తి కావస్తోంది. ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. సోషియో-ఫాంటసీ చిత్రంగా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి వశిష్ట దర్శకత్వం వహిస్తుండగా.. త్రిష కథానాయికగా నటిస్తుంది. యూవీ క్రియేషన్స్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రం ఈ ఏడాది చివరిలో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అయితే ఈ మూవీ నుంచి తాజాగా అప్‌డేట్‌ను పంచుకున్నాడు దర్శకుడు వశిష్ఠ. ఈ మూవీ చివరి షెడ్యూల్ షూటింగ్ తాజాగా స్టార్ట్ అయినట్లు- మెగాస్టార్ చిరంజీవి సెట్స్‌లో జాయిన్ అయినట్లు- ప్రకటించాడు. ఈ సందర్భంగా సెట్స్‌లో ఉన్న చిరు ఫొటోను పంచుకున్నాడు. అయితే లాస్ట్ షెడ్యూల్‌లో పాటను చిత్రీకరించబోతున్నట్లు తెలుస్తుంది. ఈ సినిమాలో ఓ రీమిక్స్ సాంగ్ ఉండబోతోందని ప్రచారం జరుగుతోంది. చిరంజీవి నటించిన సూపర్ హిట్ సినిమాలోని ఏదైన ఒక పాటను 'విశ్వంభర' సినిమాలో రీమిక్స్ చేయబోతున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. ఈ వార్తల్లో ఎంతవరకు నిజముందో తెలియదు కానీ సోషల్ మీడియాలో దీనిపై పెద్ద చర్చ జరుగుతోంది. బాలీవుడ్ నటి మౌని రాయ్ ఈ స్పెషల్ సాంగ్ లో చిరంజీవితో కలిసి స్టెప్పులు వేయనున్నారని కూడా సమాచారం. 'విశ్వంభర' సినిమాకు ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్నారు.



# లక్ కోసం ఎదురు చూస్తున్న కృతిశెట్టి

తొలి సినిమాతోనే పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న ముద్దుగుమ్మ కృతి శెట్టికి అదృష్టం ఎక్కువ కాలం నిలవలేదు. శ్యామ్ సింగ రాయ్, బంగార్రాజు వంటి సినిమాల్లో కృతి ఓకే అనిపించుకున్నా.. ఆ తర్వాత వరుసగా చేసిన సినిమాలు మాత్రం ఆమెను స్ఆర్‌గా నిలబెట్టలేక పోయాయి. ప్రేక్షకులు పెద్దగా కనెక్ట్ కాకపోవడంతో ఆమెపై ఆసక్తి తగ్గిపోయింది. చివరగా.. 'మనమే' చిత్రతో కూడా నిలవలేకపోయింది. దీంతో తెలుగులో అవకాశాలు తగ్గడంతో తమిళ సినిమాల వైపు దృష్టి పెట్టిన కృతి. ప్రస్తుతం అక్కడ ఎల్.ఐ.కె, జీనీ సినిమాలు చేస్తుంది. ఈ రెండు సినిమాల పై ఆమె చాలా హోప్స్ పెట్టుకుంది. టాలీవుడ్‌లో మళ్లీ తన మార్క్ చూపించాలంటే, ఈ సినిమాల సక్సెస్ చాలా ఇంపార్టెరట్. ప్రస్తుతం టాలీవుడ్ డైరెక్టర్లు న్యూ ఫేస్‌లను ఎక్కువగా ఇంపార్టేన్స్ ఇస్తున్న సమయంలో, కృతిశెట్టి మళ్లీ గట్టిగా రీ ఎంట్రీ- ఇవ్వాలంటే, కంటెంట్ బేస్డ్ సినిమా లేదా.. పవర్‌ఫుల్ పాత్రతో రీబౌండ్ కావాల్సిందే. తమిళ సినిమాల్లోని ఆమె పనితీరు బాగుంటే, టాలీవుడ్‌కి తిరిగి రావడం పెద్ద విషయమేమీ కాదు.అంటే కోలీవుడ్‌లో ఆమె చేసిన ఈ కొత్త ప్రయత్నం ఆమె ఫేట్‌ని మళ్లీ ఎత్తుకు తీసుకెళ్తుందా లేదా అన్నది. అందుకే ఇంతకు ముందు గ్లామర్ షో విషయంలో రిజర్వ్‌డ్‌గా ఉండే కృతి.. ఇప్పుడు మాత్రం ఫుల్ రెచ్చిపోయి ఫోటోషూట్‌లలో కొత్త లుక్‌లతో సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. సినిమాల ఛాన్సులు తగ్గినా, అభిమానుల్లోనూ, ట్రెండ్‌లోనూ తన ప్రెజెన్స్‌ని కొనసాగించేందుకు ఆమె ప్రయత్నం చేస్తోంది.



# పవన్ అభిమానుల అత్యుత్సాహం

**లండన్‌లో హరిహర వీరమల్ల నిలిపివేత**

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన 'హరిహర వీర మల్లు' చిత్రం లండన్‌లోని ఓ థియేటర్‌లో ప్రదర్శితమవుతుండగా అనూహ్య ఘటన చోటు-చేసుకుంది. సినిమా స్క్రీనింగ్ సమయంలో కొందరు అభిమానులు కాన్ఫెట్టి (రంగు కాగితాలు) చల్లడంతో, థియేటర్ సిబ్బంది వెంటనే స్క్రీనింగ్‌ను నిలిపివేశారు. గురువారం ఈ సినిమా విడుదల కాగా.. యూకేలోని ఓ సింగిల్ స్క్రీన్ థియేటర్‌లో 'హరి హర వీర మల్లు' సినిమాను ప్రదర్శిస్తున్నారు. అయితే ఈ సినిమాను చూడటానికి వెళ్లిన అభిమానులు తమ హీరోపై అభిమానాన్ని చాటుకునేందుకు థియేటర్ లోపల కాన్ఫెట్టి చల్లడం మొదలుపెట్టారు. ఇండియాలో తమ హీరోలకు ఇలాంటివి చల్లడం మనకు కనిపిస్తునే ఉంటాయి. అయితే విదేశాల్లోని థియేటర్లలో ఇలాంటి వాటికి అనుమతిలేదు. ఒకవేళ ఇలా పేపర్లు చింపి వేయాలి అనుకుంటే ముందుగానే థియేటర్ యాజమాన్యం వద్ద అనుమతిని తీసుకోవాలి. అయితే పవన్‌పై అభిమానం చూపేందుకు కాన్ఫెట్టిని చల్లిన అభిమానులపై థియేటర్ సిబ్బంది సీరియస్ అయ్యింది. దీంతో వెంటనే స్పందించి సినిమా ప్రదర్శనను నిలిపివేశారు. కాన్ఫెట్టి చల్లిన అభిమానులను థియేటర్ నుండి బయటకు వెళ్లిపోవాలని, ఇలాంటి చర్యలు ఆమోదయోగ్యం కాదని స్పష్టం చేశారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# వార్ -2 ట్రైలర్ విడుదల

**అదరగొట్టిన ఎన్టీఆర్, హృతిక్**

జూనియర్ ఎన్టీఆర్, హృతిక్ రోషన్ కాంబోలో వస్తున్న మల్టీస్టారర్ వార్-2 ట్రెండింగ్ లోకి వచ్చేసింది. ఆగస్టు 14న రిలీజ్ కాబోతున్న ఈ సినిమా ట్రైలర్ ను తాజాగా రిలీజ్ చేశారు. ఇందులో ఎన్టీఆర్, హృతిక్ రోషన్ పాత్రలకు సమాన న్యాయం దక్కినట్టు- కనిపిస్తోంది. ఇందులో ఎన్టీఆర్ ను హృతిక్ రోషన్ పాత్రకు సమానంగా యాక్షన్ సీన్లు ఇచ్చేశారు. ఎవరిని ఎక్కువ చేయకుండా.. ఎవరినీ తక్కువ చేయకుండా ఇందులో ఇద్దరినీ సమానంగా చూపించిన విధానినికి ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. ఆ మధ్య ఎన్టీఆర్ బర్త్ డే గిఫ్ట్ గా వచ్చిన టీజర్ పై ఎన్టీఆర్ ఫ్యాన్స్ తీవ్రంగా హర్ట్ అయ్యారు. ఈ టీ-జర్ పై ట్రోల్స్ స్టార్ట్ చేశారు. ఎన్టీఆర్ ను కావాలనే తక్కువ చేసి చూపించారంటూ నానా రచ్చ చేశారు. అయాన్ ముఖర్జీ, హృతిక్ రోషన్, యష్ రాజ్ ఫిలిమ్స్ ను సోషల్ మీడియాలో ఏకి పారేశారు. దాంతో మూవీ టీజర్ కు ఎన్టీఆర్ టీజర్లకు వచ్చేంత ఆదరణ రాలేదు. ఆ ఎఫెక్ట్ -ట్రైలర్ లో స్పష్టంగా కనిపిస్తోంది. ఎన్టీఆర్ ను ఏ మాత్రం తక్కువ చేయకుండా ట్రైలర్ లో చూపించారు. ఒక రకంగా చెప్పాలంటే హృతిక్ రోషన్ పాత్ర కంటే ఎన్టీఆర్ పాత్రకు ఎక్కువ స్పేస్ ఇచ్చారు. ఇది ఆయన ఫ్యాన్స్ ను సంతృప్తి పరుస్తోంది. ఇప్పటి వరకు ఎన్టీఆర్ ఇలాంటి పాత్రలో కనిపించలేదు. ఇందులో ఆయన లుక్స్, యాక్షన్ లో ఆయన స్క్రీన్ ప్రజెన్స్ ఆకట్టు-కుంటు-న్నాయి. ఇది చూసిన ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఖుషీ అవుతున్నారు. ఇందులో ఇద్దరూ సోల్జర్స్ అని.. ఇది వార్ అంటూ అశుతోష్ రానా చెప్పిన డైలాగ్ ను బట్టి ఇద్దరి పాత్రలు సమానంగానే ఉంటాయనే హింట్ అయితే ఇచ్చారు. మొత్తానికి ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఎఫెక్ట్ మూవీ -ట్రైలర్ పై బాగానే కనిపిస్తోంది. ఇదే ఇంపార్టెన్స్ థియేటర్లలో కనిపిస్తే ఎన్టీఆర్ ఫ్యాన్స్ కు అంతకు మించి ఇంకేం కావాలి అంటున్నారు ట్రేడ్ పండితులు. ఈ మూవీ ఆగస్టు 14న రజినీకాంత్ కూలీ సినిమాతో పోటీ-పడుతోంది.

